జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 07 మార్చి 2025 | సంపుటి: 17 | సంచిక: 363 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:30 AM , సూర్యాస్తమయం : 06:30 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తున్నాం

**భద్రతాలోపంపై విదేశాంగ శాఖ ఆగ్రహం**

న్యూఢిల్లీ,మార్చి6(ప్రజాజ్యోతి): భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆయనపై ఖలిస్థానీ

మిగతా1 2లో..

## వైభవంగా యాదాద్రీశుడి బ్రహ్మోత్సవాలు

**గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చిన నారసింహుడు**

యాదాద్రి,మార్చి6(ప్రజాజ్యోతి): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 6వ రోజు బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు

మిగతా 2లో..

# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

## బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నాం

## బాధ్యతగా ఏపికి సహకారం అందిస్తున్నాం

## మీడియాతో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్



విశాఖపట్నం,మార్చి6(ప్రజాజ్యోతి): భారత్‌పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారని చెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్టు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వంగా కాదు.. మా బాధ్యతగా ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నాం అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..అన్నారు.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో.. రెండో చర్చ విశాఖ లో నిర్వహించాం అన్నారు.. విశాఖలో బ్జడెట్ పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం అన్నారు.. ఇక, పోలవరం ప్రాజెక్ట్ కి అధిక

మిగతా 2లో..



# కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

## ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి

- ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది
- ప్రజా సమస్యలపై ఇక చట్టసభల్లో నిలదీస్తాం
- సీఎం రేవంత్ గాలిమాటలకు సమాధానం చెప్పాలా?
- మీడియా సమవేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- బెజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం
- రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబరాలు
- బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు.

మిగతా 2లో..



# జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ

## తాజా రాజకీయాలపై ఇరు నేతల చర్చ

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): తాజా రాజకీయాల నేపథ్యంలో అనూహ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తాననని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు.

త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది. అలాగే ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు తదితర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించివుంటారని అనుకుంటున్నారు.

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం

**బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని సీఎం ఆదేశం**

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ కొనసాగింది. మాల, మాదిగ, దక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని

మిగతా 2లో..

## అమెరికా పరిణామాలతో ఆందోళన

**ట్రంప్ బెదరింపులపై మోడీ స్పందించాలి**

**మోడీతో చంద్రబాబు మాట్లాడాలి**

**మీడియా సమావేశంలో సీపీఐ కార్యదర్శి నారాయణ**

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక భారతీయులకు రక్షణ లేకుండా పోయిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అమెరికాలో తాజా పరిస్థితిపై ఆయన మీడియాతో మాట్లాడారు. 'మోడీ వివిధ దేశాల అధినేతలతో సమావేశాలకే పరిమితం అవుతున్నారు.. ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన దేశంగా ఉన్న అమెరికా బెదిరింపులకు దిగడం సరికాదు.. ఇతర దేశాల సంపదను కొల్ల



గొట్టేందుకు అమెరికా ప్రయత్నం చేస్తుంది.. ఎలాన్ మాస్క్ తో డిబేట్ సందర్భంగా వీధి రౌడీ లాగ ట్రంప్ ప్రవర్తన ఉంది.. ప్రపంచ వ్యాప్తంగా ట్రంప్ కు వస్తున్న వ్యతిరేతను భారత్ తరుపున మోడీ ఉపయోగించుకోవాలి.. లేదంటే వంద కోట్ల భారతియుల ప్రయోజనాలను అమెరికా కు తాకట్లు పెట్టినట్లు అవుతుందని నారాయణ అన్నారు. ప్రపంచ పెట్టుబడి దారులంతా ఏకం అయ్యే ప్రమాదం ఉంది..

మిగతా 2లో..

# ఈఏపీసెట్‌కు భారీగా దరఖాస్తులు

## ఐదు రోజుల్లోనే 48,158 దరఖాస్తులు

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించనున్న ఈఏపీసెట్ 2025కు గత శనివారం నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమైన సంగతి తెలిసిందే. మార్చి 1వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అయితే కేవలం ఐదు రోజుల్లోనే ఊహించని రీతిలో దరఖాస్తులు వచ్చాయి. దాదాపు 48,158 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఈఏపీసెట్ కో కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్ రెడ్డి తెలిపారు. వీరిలో 31,805 మంది ఇంజినీరింగ్, 16,317 మంది అగ్రికల్చర్-ఫార్మసీ, మరో 36 మంది రెండు విభాగాల పరీక్షలు రాసేందుకు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

మిగతా 12లో..



## భూపాలపల్లి అటవీ ప్రాంతంలో చిరుత సంచారం

**ఆందోళనలో స్థానిక ప్రజానీకం**

**చిరుత సంచారాన్ని ధృవీకరించని అటవీశాఖ**

జయశంకర్ భూపాలపల్లి,మార్చి6(ప్రజాజ్యోతి): వామ్మో.. పులి సంచరిస్తోందంటూ జిల్లాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఎక్కడిదో వీడియో తెలియదుకానీ సోషల్ మీడియాలో మాత్రం వైరల్ అవుతోంది.

మిగతా 12లో..

## అంతుచిక్కని వ్యాధితో 13మంది మృతి

ఛత్తీస్‌గఢ్,మార్చి6(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోఅంతుచిక్కని వ్యాధి కారణంగా సుక్మా జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో నెల రోజుల వ్యవధిలోనే 13 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్రమత్తమైన అధికారులు గ్రామంలోని 80 మంది బ్లడ్ శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపారు. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న చిన్న గ్రామం ధనికొర్తలో ఈ ఘటన వెలుగు చూసింది. గ్రామంలో దాదాపు ప్రతి ఇల్లూ ఈ వ్యాధికి ప్రభావితమైంది. ఈవ్యాధి కారణంగా ఇప్పటి వరకూ 13మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మరణానికి ఖచ్చితమైన కారణం మాత్రం

మిగతా 12లో..

## ఎస్‌ఎల్‌బీసీ ఘనటపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్

- ప్రమాదం గురించి పట్టించుకోలేదు
- కమీషన్ల కోసమే పనులు
- మాజీమంత్రి కేటీఆర్ ఆరోపణలు



హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 12లో..

# ఘనంగా శబరి మాత, శివాలయ విగ్రహ ప్రతిష్టాపన



- ముఖ్య అతిథిగా బోథ్
- ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మార్చ్ 6 :** బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామంలో గత మూడు రోజుల నుంచి



ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ శబరి మాత మరియు శివాలయ విగ్రహ ప్రతిష్టా పన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వ హించారు. ఈ సంద ర్భంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువతో సన్మానించారు. శబరి మాత ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమా నికి రూ.40 వేలు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ప్రజలందరూ భక్తి మార్గంలో నడవాలని గిర్నూర్ గ్రామంలో అమ్మ వారి భక్తులు ఎక్కువగా కనిపిస్తున్నారని ఎంత భక్తి ఉంటే మూడు రోజుల నుంచి గ్రామమంత ఒకేచోట చేరి పూజలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మార్చ్ 6 :** బజారత్నూర్ మండల కేంద్రంలోని జాతర్ల గ్రామానికి చెందిన భగత్ సంతోష్ వయస్సు 36. అనే ఆటో డ్రైవర్ అప్పుల బాధతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు వెళ్లి వివరణ అడుగగా, ఎస్సై అప్పా రావు తెలిపిన వివరాల ప్రకారం జాతర్ల గ్రామా నికి చెందిన భగత్ సంతోష్‌కు రూపాయలు నాలుగు లక్షల వరకు ప్రైవేటు అప్పులు ఉండ డంతో మనస్థాపనకు గురై గ్రామ సమీపంలో పంట పొలాల వద్ద చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు అటువైపుగా వెళ్లిన రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచానామా నిర్వహించారు.భార్య రోజా మరియు ఇద్దరు కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# నిర్మల్ ఆర్టీసీ డిపోలో ముగిసిన పవర్ ప్రోగ్రామ్



**నిర్మల్ టౌన్ మార్చి,6(ప్రజాజ్యోతి) :** ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆధ్వర్యములో పిబ్రవరి 18 నుండి 5 మార్చి వరకు కొనసాగిన పవర్ ప్రోగ్రామ్ బుధవారం ముగిసాయి.నిర్మల్ ఆర్టీసీ ఉద్యోగులు ఎం.డి. సజ్జనార్ సందేశం శ్రద్ధగా వింటూ వారు సూచించిన ప్రతి అంశం తిలకించారు.సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి ఇది నాది అని పనిచేయాలని ప్రతి ఉద్యోగి సంస్థ కోసం పనిచేయాలని సంస్థ మనుగడ కొరకు పనిచేయాలని ఎం.డి. సూచించారు.డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ క్లాసుల ద్వారా మన ఉద్యోగులు చాలా నేర్చుకున్నారని,రోజు ట్రైనింగ్ క్లాసులో ప్రతిజ్ఞ చేయించడం, మోటివేషన్ గేమ్స్ అదించడం,అధికారులు ఉద్యోగులు కలిసి భోజనాలు చేయడం జరిగిందని డిపోమేనేజర్ తెలిపారు.ఉద్యోగులలో నైపుణ్యాన్ని,సృజనాత్మకను పెంచుకోవడానికి ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశమని ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉండడం ప్రతి పని నాది అనిచేయాలని మేనేజర్ తెలిపారు.ఈ ముగింపు కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్,అసిస్టెంట్ ఇంజనీర్ (ఎం) నవీన్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు కసరత్తు

- పర్య వేక్షణ, ప్రత్యేక తరగతులతో మేలు కలిగేనా!



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చ్6 (ప్రజాజ్యోతి) :** పదవతరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు జిల్లా విద్యాశాఖ కసరత్తు చేస్తుంది. ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో వార్షిక పరీక్షలను రాయడానికి సన్నద్ధం చేస్తున్నారు. నవంబరు మాసం నుండే ప్రత్యేక తరగతులను ప్రారంభించి విషయాలవారిగా సందేహాలను నివృత్తి చేశారు. ప్రత్యేక తరగతులలో భాగంగా ఆయా విషయాల్లో 4 స్లిప్ టెస్టులను నిర్వహించి ఆ ఫలితాలను సమీక్షించారు. వెనకబడిన విద్యార్థులపై మరింత దృష్టి సారించి ప్రగతి సాధించేలా చర్యలు తీసుకున్నారు. గత 2 విద్యాసంవత్సరాలలో పదవతరగతి ఫలితాలలో నిర్మల్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది ఈ విద్యాసంవ త్సరంలో ప్రథమ స్థానం పదిలం చేసుకోవడాని విద్యాశాఖ సమన్వయంతో చర్యలు తీసుకుంటుంది. విద్యాశాఖ అధికారి ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శిస్తు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచనలు చేస్తున్నారు.

**విద్యాశాఖపై కలెక్టరు ప్రత్యేక దృష్టి :** పదవతరగతిలో ఉత్తమ పలితాలతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి కలెక్టరు అభిలాష అభినవ్ ప్రత్యేక దృష్టిని సారించారు.ఆయా పాఠశాలలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఫలితాలలో వెనకబడటానికి గల కారణాలను తెలుసుకుంటు వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. గురువారం నిర్వహించిన సమీక్షలో ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేస్తు విద్యార్థులు నష్ట పోకుండా చూడాలని సూచించారు.

**ప్రొఫెషనల్ పరీక్షలు ప్రారంభం :** పదవతరగతి ప్రీఫైనల్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. వార్షిక పరీక్షల తరహాలో నిర్వహించే ఈ పరీక్షలవలన విద్యార్థులు చేసే పొరపాట్లు దిద్దు కోవడానికి అవకాశం కలుగుతుంది. గణితం, ఆంగ్ల పరీక్షలకు గాను ఓఎం ఆర్ షీట్లను ఇస్తు బోర్డు పరీక్షలపై మరింత అవగాహన కల్పిస్తున్నారు.



# వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి బంగారు తాళి మరియు మెట్టెలు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్





**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మార్చ్ 6 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ వార్షికోత్సవం మరియు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బంగారు తాళి మరియు మెట్టెలు అందజేశారు. పల్లకి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే గారికి ఆలయ సభ్యులు శాలువతో సన్మానించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల భక్తులు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావోపై అవగాహన కార్యక్రమం





**జైనూర్ మార్చ్ 06 (ప్రజా జ్యోతి) :** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనురు మండల్ పట్నాపూర్ గ్రామంలో గల కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2015లో ప్రవేశపెట్టిన భేటీ బచావో బేటి పడావో అనే పథకం ప్రవేశించి 10 సంవత్సరాలు కావడంతో పదవ వార్షిక కార్యక్రమాలు భాగంగా గురువారం రోజున పట్నాపూర్ గ్రామంలో బాలిక ఆశ్రమ ఉన్నత పాఠశాలలో తలిసేమియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము తలిసే మియా కొమురం భీం జిల్లా కోఆర్డినేటర్ ఆడ వెంకటేష్, ఆత్రం రాజేశ్వరి విద్యార్థినిలకు రక్తహీనత ఆరోగ్య సమస్యలు లింగ నిర్ధారణ బాల్య వివరాలు విషయాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భేటీ బచావో బేటి పడావో పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

అనంతరం మీకు ఏ సమస్య వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదించాలని సూచించారు (1098100181108) ఈ కార్యక్రమంలో విద్యార్థులు హెచ్ఎం ఎం అరుణ, ఏఎన్ఎం సరోజ, ఆర్ నందు బాయి, ఆర్ కడ బాయి, ఆర్ సురేఖ, పి గజానంద్, ఆపరేటర్ లు ఉపాధ్యాయులు పాల్గొన్నరు.

# ఎమ్మెల్సీల విజయం బిజెపి కార్యకర్తలకు అంకితం

ఘనంగా విజయోత్సవ సంబరాలు




**బెల్లంపల్లి, మార్చి 06(ప్రజాజ్యోతి) :** ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ జిల్లాల భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల విజయం బిజెపి కార్యకర్తలకు అంకితం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. ఎమ్మెల్సీలుగా భారీ మెజారిటీతో గెలుపొందిన చిన్న మైల్ అంజి రెడ్డి, మల్క కొమరయ్య ఘన విజయం సాధించడం హర్షణీయం అన్నారు. వారికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు గెలిచిన సందర్భంగా బీజేపీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ అధ్యక్షతన విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ పార్టీ శ్రేణులు టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే అమర రాజుల శ్రీదేవి, మండల అధ్యక్షులు దుడపాక భరత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో ఉమ్మడి ఆదిలాబాద్ నుండి మొదలు కొని అలంపూర్ వరకు ప్రజలందరూ బీజేపీ వెంట ఉన్నారని ఎమ్మెల్సీ ఎన్నికలలో ధర్మం గెల్చిందని అన్నారు. ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అబద్ధపు పునాదుల మీద అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు చెంపపెట్టు లాంటివని అన్నారు. పట్టభద్రులు మరియు ఉపాధ్యాయులు బీజేపీ కే పట్టం కట్టారని ఈ రాష్ట్రంలో గానీ దేశంలో గానీ బిజెపియే శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారని ఇచ్చిన హామీలు ఇకనైనా పూర్తిస్థాయిలో నెరవేర్చులన్నారు ఈ విజయం తమకు మరింత బాధ్యతను పెంచాయని ప్రజలిచ్చిన బాధ్యతను బిజెపి తీసుకుని ప్రజల పక్షాన రానున్న రోజులలో కొట్లాడి ప్రజలకు బిజెపి అండగా ఉంటుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ అభ్యర్థులు మాత్రమే గెలుస్తారని ప్రజలు ఈ ఎన్నికల ద్వారా తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు %ఇ% ఎఫ్‌సిఐ బోర్డు సభ్యులు పులగం తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామ గౌని మహేందర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధీర్ గౌడ్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నల్లుల సంగీత, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సంఘర్ష సీతాలు, మండల ప్రధాన కార్యదర్శులు పుట్టా కుమార్, కోమండ్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు రావుల మధుకర్, గుజ్జేటి శేఖర్, ఆవుల చందు సీనియర్ నాయకులు రేవెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుడు,అంబేద్కర్ మార్గాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి




**వాంకిడి, మార్చ్ 06( ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి శ్రామినేర్ శిబిరంలో పాల్గొన్న శ్రామినేర్లు బుద్ధుడి శాంతి మార్గాన్ని, అంబేద్కర్ క్రాంతి మార్గాన్ని ప్రజల్లోకి వెళ్ళినప్పుడే జ్ఞానవంత సమాజం ఏర్పడుతుందని తెలంగాణ యునియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజె)ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్ అన్నారు.గురువారం ఆయన వాంకిడి మండల కేంద్రంలో ని జేత్వాన్‌లో నిర్వహిస్తున్నా బౌద్ధ దమ్మ దీక్ష శ్రామినేర్ లో విలేకరుల బృందంతో సందర్శించి మాట్లాడారు. ప్రపంచ శాంతి మార్గం తోనుషులంత సమానమని బుద్ధుడు ప్రబోధిస్తే,భారత రాజ్యాంగ ద్వారా అంబేద్కర్ దేశ ప్రజలకు సుఖమయ జీవితాన్ని అందించారని పేర్కొన్నారు. నాగపూర్ పట్టణానికి చెందిన భారతీయ బౌద్ధ బిక్కు సంఘా భీక్షు బౌద్ధ గురు భాదంతే బంతే ధమ్మ సారధి నేతృత్వంలో కొనసాగుతున్న శ్రామినేర్ శిబిరంలో వారం రోజుల పాటు బుద్ధుడు నాటి సమాజానికి చూపిన శాంతి మార్గం,జీవన శైలి నేటి సమాజానికి కూడా అందచేయవలన అవసరం ఎంతైనా ఉందని, అదేవిధంగా అంబేద్కర్ భారత రాజ్యాంగ ద్వారా అందించిన స్పూర్తిని ప్రజల్లో చైతన్యం కల్పించాలని కోరారు.అంతకు ముందు భారతీయ బిక్కు సంఘ్ ప్రధాన కార్యదర్శి ధమ్మ సారధి, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్, దీక్షలో కూర్చున్న శ్రామినెర్లకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో భంతే రాహుల్ బోధి (నాగపూర్), భ%ళి%తే నిన్నాన్ (మహారాష్ట్ర), ఎస్ ఎస్ డి జిల్లా ఇన్చార్జి,శ్రామినేర్ ధమ్మ దీప్ ,బౌద్ధ మహా సభ మండల అధ్యక్షులు జయరాం,అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్,ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్,సమాజ అధ్యక్షులు మహాత్మా రాజేంద్ర ప్రసాద్, నాయకులు రోషన్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# దార కళ్యాణి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఉపాధ్యాయ పట్టుబద్రుల విజయోత్సవ సంబరాలు





**బెల్లంపల్లి, మార్చి 06(ప్రజాజ్యోతి) :** ఉమ్మడి అదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ జిల్లాలలో ఉపాధ్యాయ మరియు పట్టుబద్రుల యొక్క ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో కాంటా చౌరస్తా ఏరియాలో టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దార కళ్యాణి మాట్లాడుతూ .... ముందుగా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గా గెలుపొందిన అంజి రెడ్డి కి అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీగా గెలుపొందిన మల్కా కొమరయ్య కి ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. 6 గ్యారంటీలు 66 అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అబద్ధాలతో గెలువలేమని మరొక్కసారి నిరుపన అయ్యింది. నరేంద్ర మోడీ అభివృద్ధి తోటే ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించామని వారు అన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించిన పట్టభద్రులకు, ఉపాధ్యాయులకి ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న కార్యకర్తలునాయకులకు అందరికీ కూడా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ నాయకులు డాక్టర్ బ్రహ్మానందం, వడ్నాల స్వామి, జీదుల రాములు, గంపల చంద్రమౌళి, ఎస్సీ మోర్చా కార్యదర్శి కల్లపల్లి నవీన్,కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్ పట్టణ, కార్యదర్శి సల్లం సుమలత, బూత్ స్థాయి నాయకులు కోదాటి స్వర్ణలత, కోదాటి కళావతి,చింతకింది లావణ్య, గౌడ్ షేక్ బాబా ,ఎర్రోజు శ్రీనివాస్,డి రాజేశం, కుని రాజుల అరవింద్, గాద సూర్య తేజ,సంతోషం గణేష్, రాజశేఖర్, హరీష్ ,కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఇక రాష్ట్రంలో రానున్నది రామ రాజ్యమే



**లక్ష్మణ చాంద, మార్చి 6 (ప్రజా జ్యోతి) :** ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పడుతున్నారని ఇక రాష్ట్రంలో రానున్నది రామరాజ్య మేనని కాంగ్రెస్ పాలనను ప్రజలు వ్యతి రేకించ డానికి ఈ ఎన్నికలు ఒక నిదర్శనమని ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలు బీజేపీ పార్టీ కైవసం చేసుకోవడం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ ఎన్నికలు ఒక శుభ సూచకమని బీజేపీ మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, మాజీ మండల అధ్యక్షులు అడ్వాల రమేష్ అన్నారు. గురువారం రోజున వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు మల్క కొమురయ్య, అంజిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించిన ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు మండల బీజేపీ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని చౌరస్తాలో టపాసులను పేల్చి జై నరేంద్ర మోదీ జై బీజేపీ అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున సంబు రాలను జరుపుకున్నారు. బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రయాణికులకు, షాపుల యజమానులకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుడ్ల రంజిత్, మాజీ ఎంపీటీసీలు నర్సారెడ్డి, తిప్పని రాజేశ్వర్, పడిగెల సురేష్, ఒసరాజు, మాజీ సర్పంచులు అడిచర్ల రవి, వెంకట్ రెడ్డి, జీవన్ రెడ్డి, బన్నెబోయిన పోశెట్టి, మండల మోర్చా అధ్యక్షులు నాగుల రాజ్ కుమార్, బోజారెడ్డి, రవీందర్ గౌడ్, పి.అశోక్, శ్రీకాంత్, ఇంద్రకరణ్ రెడ్డి, భుక్యా నగేష్, నరేష్ బీ జేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల సంబరాలు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీకే పట్టం కట్టిన పట్టభద్రులు



**జైనూర్ మార్చ్ 06 ( ప్రజా జ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ శ్రేణులు ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజారిటీతో చిన్నమైల్ అంజి రెడ్డి గెలవడంతో బాణసంచలు కలుస్తూ ఒకరికి ఒకరు మిఠాయి తిన్పించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు అనంతరం జిల్లా నాయకులు సందీప్ మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలం కావడంతో నేడు ప్రజలు భారతీయ జనతా పార్టీ కి ఓటు వేసి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డికి పట్టభద్రులు ఓటు వేసి గెలిపించారు వారికి అభినందనలు తెలిపారు మేశ్రం జ్ఞానేశ్వర్ మండల అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి రాథోడ్ సందీప్ బిజెవైఎం మండల అధ్యక్షుడు అర్జున్ దిలీప్ నగేష్ దేవ్ రావు జనార్దన్ జగన్ బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపి నాయకుల సంబరాలు



**బెజ్జూర్ మార్చి 06 ప్రజా జ్యోతి :** మండలకేంద్రంలో గురువారం బాజపా నాయకుల సంబరాలు. పట్టభద్రుల ఎన్నికల్లో బాజపా అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించినందుకు టపాసులు పేలుస్తు మిఠాయి పంచారు. ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బాజపాతోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు.ఈకార్యక్రమంలో బాజపా నాయకులు పాల్గొన్నారు.

# ఈత చెట్ల తొలగింపు కొరకు అనుమతులు జారీ : జిల్లా కలెక్టర్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 06 (ప్రజా జ్యోతి) :** జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా ఈత చెట్ల తొలగింపు కొరకు అనుమతులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్తో కలిసి ఆబ్కారీ, మద్యనిషేధ, ఉద్యానవన, సింగరేణి, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బూదకలాన్ గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ కొరకు సింగరేణి స్థలంలో 464 ఈత చెట్ల తొలగింపు కొరకు సంబంధిత శాఖల నుండి అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. తొలగించిన చెట్లకు బదులుగా సింగరేణి భూములలో రెట్టింపు సంఖ్యలో మొక్కలు నాటాలనే నిబంధనతో అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈత చెట్లకు సంబంధించిన నష్టపరిహారం 50 శాతం భూమి యజమాని అయిన సింగరేణి సంస్థకు, 25 శాతం గీత కార్మికుల సొసైటీకి, మిగిలిన 25 శాతం ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని, ఒకవేళ సొసైటీ మనుగడలో లేనట్లయితే ఆబ్కారీ, మద్యనిషేధ శాఖకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆబ్కారీ, మద్యనిషేధ శాఖ పర్యవేక్షకులు నందగోపాల్, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, డి సెక్షన్ పర్యవేక్షకులు అరవింద్, సింగరేణి సంస్థ సీనియర్ ఎస్టేట్ అధికారి నవనీత, ఫారెస్ట్రీ మేనేజర్ రమణారెడ్డి, డిప్యూటీ ఎస్.ఈ. ఆర్.నరేష్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఎండి. ఆసిఫ్, బెల్లంపల్లి నాయబ్ తహశిల్దార్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 06 (ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల పేదలకు వైద్యం అందించడంలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలోని రైతు వేదికలో లయన్స్ క్లబ్,కందూరు రామ్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు. కృష్ణ మండలంలోని పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, దాదాపుగా 250 మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా120 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహాబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది. ఈ సందర్భంగా మఖ్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నేటి సమాజానికి లయన్స్ క్లబ్ లాంటి సంస్థలు ఎంతో అవసరమని తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు కూడా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇట్టి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు కూడా అందజేస్తున్నారని తెలిపారు. చుట్టూ పక్కల గ్రామ ప్రజలు కందూరు రామ్ రెడ్డి లయన్స్ క్లబ్ కంటి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మక్తల్ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ బి.రవికుమార్, నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ

- పాల్గొన్న కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి
- సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు - అభివృద్ధిలో దూసుకుపోతున్న మద్దూర్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి06:** మద్దూరు మండల కేంద్రంలో సుమారు 30 కోట్ల నిధులతో గురుకుల పాఠశాల నూతన భవన నిర్మాణానికి గురువారం రోజు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి మరియు కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గురుకుల పాఠశాల మంజూరు కావడంతో మండలంలోని చదువుకుంటున్న విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.అలాగే మద్దూర్ ముఖ్యమంత్రి నియోజకవర్గం కావడం వల్ల మద్దూరు మండలం పై ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పనులు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోవడానికి సహకరిస్తున్నారు.అనంతరం రోడ్డు దగ్గర లో నరసింహస్వామి దేవాలయానికి భూమి పూజ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది అన్నారు.గురుకులాలు మోడల్ స్కూల్ వంటి కోసం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ తాసిల్దార్ మహేష్ కుమార్ గౌడ్,ఎంపీడీవో నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు, కోస్గి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు,మాజీ ఎంపీపీ సంజీవ్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరేష్ గౌడ్,సి.చంద్రప్ప,పెద్ద మల్లికార్జున్,చిన్న మల్లికార్జున్,రమేష్ రెడ్డి,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే పరేడుకు ఎంపికైన కల్యాణిని సన్మానించిన ముఖ్యమంత్రి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి06:** న్యూఢిల్లీలో 2025 జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్కు నారాయణగూడలోని బాబుజగ్జీవన్ రాం ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన కె. కల్యాణి ఎంపిక అయింది.ఈ సందర్భంగా గురువారం రోజు సీఎం ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి కళ్యాణిని శాలువా కప్పి సన్మానించారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని తెలిపారు.డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న ఆమె.. గత మూడు నెలల నుంచి సికింద్రాబాద్లో నిర్వహించిన భిన్న క్యాంపుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ అమ్మాయి మద్దూరు మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి కావడం విశేషం నిరుపేద కుటుంబం నుంచి ఢిల్లీ వరకు వెళ్లి పేరు తెచ్చుకోవడం ఎంతో మంచిదని మద్దూరు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రైతుల అనుమతులు లేని జలాశయం సర్వేలు ఆపాలి

- ఏజెన్సీ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో
గ్రామసభ తీర్మానం లేకుండా ఎలాంటి ప్రాజెక్టులు చేపట్టరాదు
- సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్



**నాగర్ కర్నూల్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని బలుమూరు గ్రామం వద్ద నిర్మాణం చేస్తున్న ఉమామహేశ్వర రిజర్వాయర్ గ్రామ రైతులు భూములు కోల్పోతున్న రైతుల అనుమతి లేకుండానే సర్వేలు చేయడం సరైనది కాదని ఏజెన్సీ ప్రాంతంలో ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా, పిశా చట్టాన్ని పరిగణలోకి తీసుకొని గ్రామసభ నిర్వహించి తీర్మానం అనంతరమే అభివృద్ధి కార్యక్రమాలు రిజర్వాయర్ లాంటి చేపట్టాలని చట్టాలు చెబుతున్న చట్టానికి వ్యతిరేకంగా సర్వేలు చేపడుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని గురువారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బల్మూరు మండల కేంద్రంలో డిప్యూటీ తాసిల్దార్ కేశవులుకి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన గ్రామసభ తీర్మానమే కీలకమని గ్రామసభ లేకుండా భూముల సర్వేలు చేయడం సరైనది కాదని ఇప్పటికైనా ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం చేయాలంటే గ్రామ ప్రజల అభిప్రాయాన్ని సేకరించి గ్రామసభ తీర్మానం అనంతరం ప్రాజెక్టు పనులు చేపట్టాలని వారు అన్నారు. లేనిచో రైతులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. బల్మూరు అనంతవరం అంబగిరి గ్రామాలకు సంబంధించిన రైతుల భూములు దాదాపుగా 1500 ఎకరాల భూమి కోల్పోతున్నారని కోల్పోతున్న రైతులు అనుమతి లేకుండానే ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తూ, సర్వేలు చేయడం తగదు అని వెంటనే ఆపాలని ఆరు డిమాండ్ చేశారు. రిజర్వాయర్ కాంట్రాక్టు పొందిన బృందా కన్స్ట్రక్షన్స్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బాలయ్య మధు శ్రీను కృష్ణ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాలను గుర్తించేందుకు రంగంలోకి స్నిపర్ డాగ్స్

ప్రత్యేక హెలిక్యాప్టర్లలో కేరళ నుండి స్నిపర్స్ డాగ్స్‌ను రప్పించిన అధికారులు



**నాగర్ కర్నూల్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** సొరంగం లోపల చిక్కుకున్న వారికి గుర్తించేందుకు ప్రత్యేక హెలికాప్టర్లలో కేరళ నుంచి టన్నెల్ లోపల మృతదేహాలను గుర్తించేందుకు స్నీపర్ డాగ్స్ మధ్యాహ్నం తెప్పించినట్టు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. గురువారం సహాయక చర్యలో భాగంగా సొరంగం లోపలికి ఐఐటి నిపుణుల సహాయం తో టన్నెల్ లోపలికి ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ సింగరేణి బృందాలు లోపలకు వెళ్లినట్టు ఉన్నత అధికారులు డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ వెల్లడించారు. అదేవిధంగా కన్వేరా బెల్టు పునరుద్ధరణతో సొరంగంలో పనులు వేగవంతం అయ్యాయని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బదవ సంతోష్ పేర్కొన్నారు. మృతదేహాలను వెలికి తీసే విధంగా 13వ రోజు సొరంగంలోపల నిరంతరాయంగా పనులు కొనసాగుతున్నాయని ఉన్నత అధికారులు వివరించారు. కాగా ఐఐటి నిపుణులతో పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి కాలరీస్ తో శుక్రవారం డాగ్స్ ఎలా నున్నట్టు అధికారులు పేర్కొన్నారు

## మఖ్తల్ సిఐగా రామ్ లాల్ రాథోడ్ బాధ్యతలు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 06 (ప్రజా జ్యోతి):** గురువారం మఖ్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రామ్ లాల్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.




మఖ్తల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ రామ్ లాల్ రాథోడ్ 2023 సంవత్సరంలో ఆరు నెలల పాటు మఖ్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత నారాయణపేటకు ఎస్బిసిఐ గా బదిలీపై వెళ్లారు. అయితే గురువారం నారాయణపేట ఎస్.బి సిఐగా విధులు నిర్వహిస్తున్నటువంటి సీఐ రామ్ లాల్ రాథోడ్ మఖ్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రావడం జరిగింది. దీంతో గురువారం ఆయన సిఐ కార్యాలయంలో మఖ్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం మఖ్తల్ సిఐ రామ్ లాల్ గారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు పరిరక్షిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సిఐ తెలిపారు.

అధికారులను ప్రలోభపెట్టి..

## ఖిల్లా ఘనపూర్‌లో అక్రమ రేషన్ బియ్యం దందా

- పక్కా నిఘాతో సీసీఎస్ పోలీసులు సింధు రైస్ మిల్లుపై దాడి
- 24బ్యాగుల రేషన్ బియ్యం పట్టివేత



**వనపర్తి ప్రతినిధి , మార్చి 6(ప్రజా జ్యోతి):** ఖిల్లా ఘనపూర్‌లో అక్రమ రేషన్ బియ్యంను సిసిఎస్ పోలీస్ అధికారులు పట్టుకున్నారు. ఖిల్లా ఘనపూర్ మండలం సోలిపూర్ గ్రామ%శీ%లో సింధు రైస్ మిల్లు యజమాని జిల్లాలో అక్రమ దందా చేస్తూ..జిల్లా అధికారులను సంతృప్తి పరుస్తూ తప్పించుకుంటున్నాడు. దీంతో సీసీఎస్ పోలీసులు పక్కా ప్లాన్‌తో బుధవారం రాత్రి 10.30లకు గోపాల్ పేట మండలం బుద్దారం నుంచి బుల్లోరా వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా ఖిల్లా ఘనపూర్ మండలం సోలిపూర్ గ్రామంలో సదరు యజమాని సింధు రైస్ మిల్లుపై సిసిఎస్ పోలీసులు దాడి చేసి పీడీఎస్ బియ్యాన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.దాదాపు 24బ్యాగుల రేషన్ బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.మిల్లు యజమాని అధికారులను ప్రలోభపెట్టి ఆ అక్రమ బియ్యం బయట దొరికినట్టు చూపి కేసు నుండి తప్పించుకోవాలని చూస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇది వైరల్ కాకుండా చూసుకొని అధికార పార్టీ నాయకుల అండదండలతో కేసు మాఫీ చేసుకోవాలని చూస్తున్నారని.. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు స్పందించి అక్రమ రవాణాను అరకట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## టన్నెల్‌లో పరిశీలించిన నేషనల్ డిజాస్టర్ సెక్రటరీ ప్రతాప్ సింగ్





**నాగర్ కర్నూల్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో జరుగుచున్న సహాయక చర్యలను పరిశీలించిన మినిస్ట్రీ ఫర్ హోమ్ అఫైర్స్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ పరిశీలించారు. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో జరుగుచున్న సహాయక చర్యల 13వ రోజున గురువారం సాయంత్రం కేంద్రం నుండి విచ్చేసిన మినిస్ట్రీ ఫర్ హోమ్ అఫైర్స్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ పర్యవేక్షించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆయనకు రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్ టన్నెల్ లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. టన్నెల్ లోపల 13.650 కిలోమీటర్ల ప్రాంతంలో టన్నెల్ బోర్ మిషన్ పై రాళ్లు, మట్టి పడి దాదాపు 150 మీటర్ల పొడవు ఉన్న టన్నెల్ బోర్ మిషన్ పూర్తిగా ధ్వంసం అయ్యిందని, అందులోనే 8 మంది ఇరుక్కు పోయి ఉన్నట్లు వివరించారు. నీరు రావడం, మట్టి, రాళ్లతో కలిసి పోయిందన్నారు. ప్రస్తుతం టి.బి.యం ను కొద్దికొద్దిగా కట్ చేస్తూ ముందుకు కార్మికులను అన్వేషిస్తున్నట్లు వివరించారు. కార్మికులను గుర్తించడానికి కేరళ నుండి క్యాడవర్ డాగ్స్ లను రప్పించినట్లు వివరించారు. కన్వేయర్ బెల్ట్ సైతం పనిచేయడం ప్రారంభమయ్యింది. మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటికి తీయించే ప్రక్రియ మొదలైతే సహాయక చర్యలు వేగవంతం అవుతుందన్నారు. అనంతరం టన్నెల్ లోపల ఉన్న ప్రస్తుత పరిస్థితులు, కొనసాగుతున్న పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు ఎన్.డి ఆర్.ఎఫ్. సిబ్బంది, కేరళ నుంచి వచ్చిన క్యాడవర్ డాగ్ స్క్వాడ్ తో కలిసి సాయంత్రం టన్నెల్ లోకి బయలుదేరి వెళ్లారు. అక్కడ క్యాడవర్ డాగ్ లను ఎక్కడినుంచి తీసుకువెళ్ళాలి, ఏ ప్రాంతంలో చూపించాలి అనే విషయాన్ని పరిశీలించి శుక్రవారం ఉదయాన్నే క్యాడవర్ డాగ్ లను వారి స్క్వాడ్ తో సహా పంపించడం జరుగుతుంది. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, డోగ్ర రెజిమెంట్ కమాన్డెంట్ పరిక్షిత్ మెహ్రా, ఎన్.డి.ఆర్.ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, జయప్రకాష్ అసోషియేట్ యం.డి. పంకజ్ గౌర్ తదితరులు ఉన్నారు.

భూనీడు గ్రామంలో

## ఎస్బిఐ బ్యాంక్ ప్రారంభం

సంతోషం వ్యక్తం చేస్తున్న కొత్తపల్లి మండల రైతులు, ప్రజలు





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి06:** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం భూనీడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ బ్యాంకును గురువారం కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపిటిసి కోట్ల మహేందర్ రెడ్డి,బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల పరిధిలోని ప్రజలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట్రాములు, దేవదాసు, వెంకట్ రెడ్డి, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం వేదికగా మఖ్తల్ విద్యార్థులు

- భరత నాట్య నృత్య ప్రదర్శన




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 06 (ప్రజా జ్యోతి):** ఆంధ్ర ప్రదేశ్ కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠం మంత్రాలయం లో గురు రాఘవేంద్ర స్వామి జన్మదిన ఉత్సవాల్లో సందర్భంగా నిర్వహించిన నృత్య కార్యక్రమంలో మక్తల్ విద్యార్థులు అద్భుత నృత్య ప్రదర్శన ఇచ్చారు. మక్తల్ పట్టణంల అధ్యనృత్యా లయ అకాడమీ ఆధ్వర్యంలో మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల ఆశీస్సులు తీసుకొని ప్రశం సాపత్రం, బహువ ంతులు అందు కున్నారు. అధ్యనృత్యాలయ అకాడమీ ఆధ్వర్యంలో పవిత్ర గురు రాఘవేంద్ర స్వామి పుణ్య క్షేత్రంలో ఇతిహాసాలకు సంబంధించిన భరత నాట్యప్రదర్శన ఇవ్వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో గురువు హారతి జోషి , విద్యార్థినిలు సాయిసప్తశ్రీ , బృంద, ఆరాధ్య, ప్రవస్య, ప్రసన్న , హాసిని, అక్షిత , క్రితి, మనశ్విని, దత్తు, ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతం

* ప్రిన్సిపాల్ జయకుమారి.



**రాయపర్తి, మార్చి 6 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సెకండ్ లాంగ్వేజ్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని కాలేజీ ప్రిన్సిపాల్ జయకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూనియర్ కళాశాలకు 159 విద్యార్థులను అలాట్ చేయగా 159 మందికి 159 మంది హాజరయ్యారని ఒక్కరు కూడా ఆబ్సెంట్ కాలేదని అన్నారు. పరీక్షా కేంద్రాన్ని వర్ధన్నపేట ఎసిపీ నరసయ్య, స్థానిక ఎస్ఐ శ్రావణ్ కుమార్ పరీక్ష నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారన్నారు.

## వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి,మార్చి 6,ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం కొలను పల్లి గ్రామానికి చెందిన గాజుల ఎల్లా గౌడ్ కుమార్తే వివాహం పాలకుర్తి లోని మాంగళ్య గార్డెన్స్ లో గురువారం జరుగగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో జిల్లా, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, మార్చి 6,ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో గురు వారం బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తాజా మాజీ సర్పంచ్ గొల్లపల్లి రమేష్ బావ ముత్తారపు రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

* వధూవరులకు నూతన వస్త్రాల బహుకరణ.



**రాయపర్తి ,మార్చి 6 ,ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో గురు వారం బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అలకుంట శ్రీనివాస్ కుమార్తె ఆశ్రిత అరుణ్ కుమార్ వివాహ వేడుకలో మరియు బొంత కుమారస్వామి కుమార్తె సుమతి - వంశీ వివాహ వేడుకలలోపాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

**ఆత్మకూరు, మార్చి 6 (ప్రజాజ్యోతి):** నూతన వధూవరులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీర్వదించాడు. గురువారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన కడుదుల పద్మ - కీ.శే. మల్లయ్య దంపతుల కుమారుడు, బిఆర్ఎస్ యూత్ నాయకుడు రాజేందర్ - శ్రావణి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాడు. వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు.



# చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపుతో ఘనంగా సంబురాలు

* శ్రీరామోజు శ్రీనివాస్ మండల అధ్యక్షులు
* మంత్రి పొన్నం ప్రభాకర్ మాటల గారడితో ప్రజలను మభ్య పెడుతున్నారు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్



**భీమదేవరపల్లి మార్చి 6 ప్రజా జ్యోతి** ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో టాపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. నరేందర్ రెడ్డి ఓటమి మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాలని రేపు జరగబోయేటువంటి స్థానిక ఎలక్షన్లలో కూడా ఇదేవిధంగా రిపీట్ అవుతుందని జోస్యం తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా మల్కా కొమురయ్య., పట్టబద్దుల ఎమ్మెల్సీ గా చిన్నమైల్ అంజిరెడ్డి నీ గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. మాజీ మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల రక్తం తాగడమే తప్ప పేద ప్రజలకు ఏమి చేయలేనటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. విధానాలు నచ్చకనే ఉపాధ్యాయులు మేధావులు గ్రాడ్యుయేట్స్ ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ విజయాన్ని అందించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ మాటల గారడితో ప్రజలను మభ్యపెడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని , కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ ని , టార్గెట్ చేయడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతు కరీంనగర్ జిల్లాలో స్థానికంగా ఇద్దరు మంత్రులుండి ఒక్క ఎమ్మెల్సీ గెలిపించుకోలేని మంత్రులు బండి సంజయ్ ని టార్గెట్ చేయడం విడ్డూరంగా ఉంది. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వాల్సి వస్తుందని స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసి ఎలక్షన్లు పెట్టకుండా దాటవేస్తూ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానిక ఎలక్షన్లలో కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు ప్రజలు. ఉమ్మడి కరీంనగర్ అభివృద్ధి జరుగుతుంది అంటే కేవలం బండి సంజయ్ కుమార్ తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించలేనటువంటి దౌర్భాగ్య పాలన కాంగ్రెస్ పాలన అని ప్రజలు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, గండు సారయ్య,మాచర్ల కుమారస్వామి, ఊస కోయిల కిషన్, అంబీర్ కవిత, దొంగల వేణు, బొజ్జపురి పృధ్వీరాజ్, దొంగల రాణా ప్రతాప్, కంకల సదానందం, లక్కిరెడ్డి మల్లారెడ్డి,అయిత సాయి తేజ, బొల్లంపల్లి శ్యామ్,కాలేరు వికాస్,సింగం రాజేందర్, చొప్పరి నవీన్,గద్ద రాజేందర్, బైక్ అని అఖిల్, సిద్ధమల్ల రమేష్, వేముల ప్రసాద్, ఆవుల శ్రీనివాస్,మొండెడ్ల ఉదయ్, తాళ్లపల్లి రవిచంద్, జనగాని కుమారస్వామి, చార్మిత, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌తో ఆత్మీయ అనుబంధం



* గుడుంబా నిర్మూలనకు విశేష పోరాటం
* నాటి స్మృతులను గుర్తుచేసుకున్న ఏఐజీ ఎస్పీ నాగరాజు
* నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల ఐజేయూ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ సత్తార్ పాషా, ఎండీ రియాజ్ పాషా

**మరిపెడ,మార్చి06(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లాతో తనది ప్రత్యేక అనుబంధమని,మహబూబాబాద్ డీఎస్పీగా విధులు నిర్వహించిన కాలంలో గుడుంబా రహిత ప్రాంతంగా మార్చేందుకు పోరాటం చేశామని హైదరాబాద్ ఏఐజీ ఎస్పీ నాగరాజు గుర్తు చేసుకున్నారు.గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తూ మార్గమధ్యంలో మరిపెడ ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కాసేపు బస చేశారు. గురువారం ఎస్పీ నాగరాజు జన్మదినం కావటంతో ఆయనకు టీయూడబ్ల్యూజే ఐజేయూ మరిపెడ మండల అధ్యక్షుడు షేక్ సత్తార్ పాషా(సూర్యా స్టాఫర్), ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహ్మద్ రియాజ్ పాషా(ప్రజాతంత్ర) కమిటీ సభ్యులు పుష్పగుచ్చం అందించి,శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ నాటి విధి నిర్వహణకు సంబంధించిన జ్ఞాపకాలను జర్నలిస్టులతో పంచుకున్నారు. నెట్ వర్క్ అంతగా లేని ఆనాడు ఈ ప్రాంతంలోని సారాయి మహమ్మారిని తరిమేందుకు 180కి. మీ బైక్ ర్యాలీ తీసి తండాల్లో,గ్రామాల్లో ప్రజలకు చైతన్యం కల్పించినట్లు గుర్తు చేశారు.రానున్న రోజుల్లో మానుకోటలోనే ఉంటూ ఇక్కడి ప్రజల అభ్యున్నతికి,ప్రాంతా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రానున్న కాలంలో తాను సమాజ సేవకు,ప్రజా సేవకు అంకితమవుతానని స్పష్టం చేశారు. ఎస్పీని సత్కరించిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా సభ్యులు షేక్ అక్తర్ పాషా(ప్రజాజ్యోతి), యూనియన్ ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్(ఆంధ్రప్రభ),ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శులు పోతుల గోవర్ధన్(మన తెలంగాణ),మెరుగు సంజీవ(రాజ్ న్యూస్),యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య(నవ తెలంగాణ), ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు పసునూటి వేణు గోపాల్ (సాక్షి రూరల్),ప్రెస్ క్లబ్ సభ్యులు మాలోతు తిరుపతి(సూర్య), తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో పీఆర్టియూ టిఎస్ నాయకుల సంబురాలు

* ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి గెలుపుతో విజయోత్సవ ర్యాలీ




**తొర్రూరు, మార్చి 6 ( ప్రజా జ్యోతి )** నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ-టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి గెలుపొందడంతో తొర్రూరు డివిజన్ కేంద్రంలో పీఆర్టీయూ-టీ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సంబరాలు జరుపుకు న్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడారు. ఉపా ధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి నాంది అన్నారు. పెండింగ్ డీఏలు, సీపీ ఎస్ రద్దు, ఆరోగ్యకార్డులు, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో ద్వారా వేతనాలు, ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీలకు, కేజీబీవీ, సమగ్రశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ మొదలగు సమస్యల పరిష్కారానికి శాసన మండలిలో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం మరియు డివిజన్ లోని ఇతర మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త నర్సింహా రెడ్డి, జీ. శ్రీనివాస రెడ్డి, ఎర్ర పూర్ణ చందర్ ,సంజీవ గంగిశెట్టి రమేష్ కుమార్, వెలిదే సురేష్,గోడిశాల రఘు, పెరుమాండ్ల రమేష్ రాష్ట్ర బాధ్యులు దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్దిలింగమూర్తి, చీకటి వెంకన్న,భూసాని సోమయ్య,యస్. ప్రభాకర్ రెడ్డి, రాం మోహన్ రెడ్డి,కొండం నర్సింహారెడ్డి, కొల్లూరు అశోక్,గునిగంటి శ్రీనివాస్,దర్గా హుస్సేన్, గుర్రం వెంకన్న, చంద్ర శేఖర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మార్చే శక్తి స్త్రీలకే ఉంది



కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి

**మరిపెడ,మార్చి06(ప్రజాజ్యోతి)** ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని మహాత్మా జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని,ఈ సమాజాన్ని మార్చే శక్తి స్త్రీకి మాత్రమే ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్)మహబూబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి గుర్తు చేశారు.మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో కెవిపిఎస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి జినక సుజాత అధ్యక్షత వహించగా దుడ్డెల రామ్మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం స్త్రీలకు పురుషులతో సమానంగా హోదా కల్పించే లక్ష్యంతో దేశంలో వివిధ ప్రణాళికలు భారత రాజ్యాంగంలో రూపొందించబడ్డాయని,కానీ ఆచరణలో వాటిని అమలు చేయకుండా పాలకులు తుంగలో తొక్కారని రామ్మూర్తి విమర్శించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక స్త్రీ కొత్త పురోగతిని సాధిస్తున్నప్పటికీ గత కాలపు పితృస్వామ్య వ్యవస్థ లో ఆధిపత్య ధోరణి నుంచి మహిళలకు పూర్తిగా విముక్తి లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా సాధికారత కోసం,వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతి రావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను మహిళలు మర్చిపోకూడదన్నారు.వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు వెళ్లాలని,అందుకే కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలని సంకల్పించడం జరిగిందన్నారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు జిన్న లచ్చయ్య, కెవిపిఎస్ సభ్యులు నందిపాటి నవీన్, చింత వెంకటేష్,జినక సుజాత, జిన్న ఉపేంద్ర సోమయ్య, మహేశ్వరి,గంగ, జ్యోతి తదితరులు ఉన్నారు.



## తొర్రూరులో బీజేపీ విజయోత్సవాలు

**తొర్రూరు, మార్చి 6 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ లో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిలో బిజెపి ఎమ్మెల్సీల ఘనవిజయాన్ని పురస్కరించుకొని తొర్రూరు అర్బన్, రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో తొర్రూరు విశ్రాంతి భవనం సెంటర్ లో బాణ సంచ కాల్చి డప్పులతో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ అధ్యక్షత వహించగా బిజెపి అసెంబ్లీ జిల్లా మండల నాయకులు పి శ్రీమాన్, కొలుపుల శంకర్ ,రచ్చ కుమార్ గట్టు రాంబాబు, అలిసేరి రవిబాబు ,మంగళ పల్లి యాకయ్య ,దేవరకొండ విష్ణు వర్ధన్, కొండ యాకన్న గౌడ్,గడ్డల శేఖర్, చెన్నోజు విజయ్ కుమార్ ,గుండా సురేష్, గట్ల భరత్ , నూకల నవీన్ ,జలగం రవి, పప్పిశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ ప్రసాద్, భాస్కర్ ,నర్కుటి చలపతి ,బానోత్ తేజస్, బండి శ్రీను ,మహేష్, ధరవత్ రాజశేఖర్ ,జగదీశ్, ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 6,** మండలంలోని రక్షింపూర్ తండ గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారంతో సిఐ దగ్గు మల్లేష్ ఆదేశాలతో ఎస్సై 2 ఈశ్వరయ్య తన సిబ్బందితో కలిసి జరుగుతున్న వివాహంపై ఆరా తీయగా బాల్య వివాహంగా గుర్తించి చట్టపరంగా నేరమని నిలిపివేశారు. చైల్డ్ వెల్ఫేర్ అధికారులు కౌన్సిలింగ్ ఇవ్వడానికి జిల్లా కేంద్రానికి తీసుకెళ్లారు. బాల్య వివాహాలకు ఎవరు ప్రోత్సహించవద్దని చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని ఈ సందర్భంగా ఎస్సై 2 ఈశ్వరయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు కానిస్టేబుల్ లింగన్న రమేష్ నాగరాజు చైల్డ్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు



## విహారయాత్రకు వెళ్లిన వరంగల్ కూరగాయల మార్కెట్ కమిషన్ వ్యాపారస్తులు

**వరంగల్ తూర్పు మార్చ్ 06 ప్రజాజ్యోతి:** వరంగల్ జిల్లా లోని లక్ష్మిపురం లోని కమిషన్ కూరగాయల వ్యాపారాస్తుల పరపతి సంఘం ఆధ్వర్యంలో విహారయాత్ర సందర్భంగా తమిళనాడు లోని అరుణాచలం, చిదంబరం, కుంభకోణం, తంజావూరు, ఫలని, మధురై రామేశ్వరం, తిరుబందూర్,కన్యాకుమారి, శ్రీ అనంతపద్మనాథ స్వామి ఆలయాలను కూరగాయల వ్యాపారాస్తులు కుటుంబం సమేతంగా సందర్శించెందుకు బయలుదేరినట్లు పరపతి సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఫిబ్రవరి 24నుంచి నేటి వరకు విహారయాత్రలు సందర్శించి నేడు మార్చ్ 6 ముగించుకొని వరంగల్ కు చేరుకుంటామన్నారు ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు బి శ్రీనివాస్,కార్యదర్శి,మరియు సంఘ సభ్యులు,శేర్ల కుమారస్వామి,కర్ర వెంకటేశ్వర్లు,డి రవి,ఎం బాబురావు, ఏ చంద్రమౌళి,శిరబోయిన అమర్ నాథ్ ,బి యాదగిరి, డి భద్రయ్య, ఆర్ రాజు, కే రాజు, ఎస్ శ్రీనివాస్,వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీ సద్వినియోగించుకోవాలి

* మరిపెడ ఎంపీడీవో విజయ



**మరిపెడ,మార్చి06(ప్రజాజ్యోతి)** ఓపెన్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు 2020లో అప్పటి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్నవారు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ ఎంపీడీవో విజయ సూచించారు.గురువారం ఆమె మరిపెడ మండల కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మరిపెడ మండలంలో మొత్తం 647 ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఉన్నాయని వాటి కోసం కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. హెల్ప్ డెస్క్ నందు ఓ సీనియర్, జూనియర్ అసిస్టెంట్,ఓ ఆపరేటర్ విధుల్లో ఉంటారన్నారు.మండలంలోని పురుషోత్తమయాగూడెంలో 73 దరఖాస్తులుండగా,నేడు ఎల్ ఆర్ ఎస్ సేకరణ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.ప్రభుత్వ ధరలను అనుసరించి ఎల్ ఆర్ఎస్ పన్ను ఉంటుందని,అనధికార లే ఆవుట్ల వివాదాలను పరిష్కరించేందుకు ఎల్ ఆర్ఎస్ దోహద పడుతుందన్నారు.

## బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు

**భూపాలపల్లి బ్యూరో మార్చి 6 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులైన చిన్నమైల్ అంజిరెడ్డి , మల్కా కొమురయ్య విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బిజెపి శ్రేణులు బాణాసంచా పేల్చి, స్వీట్స్ పంపిణి చేశారు.బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ తెలంగాణాలో ప్రతిష్టత్మాకంగా జరిగినటువంటి కరీంనగర్, మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కమలనాధుల విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు, నిరంతరం శ్రమించిన బీజేపీ నాయకులకు,కార్యకర్తలకు, ధన్యవాదములు తెలిపారు. రానున్న స్థానిక ఎలక్షన్ లో కూడా బీజేపీ అధిక మొత్తంలో స్థానాలకు కైవసం చేసుకొని విజయ కేతానం ఎగురవేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 06(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఇంటర్ పరీక్షల సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్





కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రగతి జూనియర్ కళాశాలకు కేటాయించిన విద్యార్థులు, గురువారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ తో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఇంటర్ విద్యా శాఖ అధికారులు, చీఫ్ సూపరింటిండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులతో కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిసిషిప్ మేళ

### ప్రభుత్వం ఐటిఐ ఓల్డ్ కళాశాల ప్రిన్సిపాల్ కన్వీనర్ ఏ. నర్సింహ చారి

నల్గొండ మార్చి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లా పరిధిలో గల అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటిఐల యందు ఉత్తీర్ణులైన అన్ని ట్రేడ్ల అభ్యర్థులకు ఈనెల 10 వ తారీఖున ఉదయం 10 గంటలకు ప్రభుత్వం ఐటిఐ, ఓల్డ్ కళాశాల నలగొండ యందు వివిధ పరిశ్రమలలో అప్రెంటిసిషిప్ ట్రైనింగ్ చేసేందుకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిసిషిప్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ. నరసింహ చారి తెలియపరుస్తూ అభ్యర్థులు వెబ్సైట్ %ఌఌ.ఖజూజూతీవత్అఎవంష్త్రఅజూఅఅఎఋ.స్త్రశీజ.అఅ% లో తమ పేర్లు నమోదు చేసుకొని ఆ నౌకలు కాపీని బయోడేటా ఫామ్ తో పాటు సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటిసిషిప్ మేళా కు హాజరు కాగలరు హాజరైన వారిలో తగిన అర్హత కలిగిన విద్యార్థులందరికీ హాజరైన కంపెనీల యందు అప్రెంటిసిషిప్ కల్పించారు. కావున ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు.

## సర్టిఫికెట్లు పోయాయి దొరికిన వారు ఇవ్వగలరు

ఆత్మకూర్ ఎం మార్చ్ 6(ప్రజా జ్యోతి):
గత మూడు రోజుల కిందట హైదరాబాద్ నుంచి ఆత్మకూరు కి వచ్చే ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ ఊరికి వచ్చే మద్య మార్గంలో చదువుకున్న పదవ తరగతి మెమో ఇంటర్ మెమో పోయావి అని ఎవరికైనా దొరికినచో ఈ నంబర్ కి 88867 17014 ఫోన్ చేయగలరని ఆత్మకు మండలం కొరటికల్ గ్రామానికి చెందిన సయ్యద్ జహంగీర్ ప్రాదేహబడ్డాడు.

## చౌల్లరామారం గ్రామ లో సామాజిక నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు

### ప్రారంభించిన మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి

అడ్డగూడూర్ మార్చి6 (ప్రజా జ్యోతి)
అడ్డగూడూరు మండలంలోని చౌల్లరామారం గ్రామపంచాయతీ సమీపంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించడం



జరిగినది. కార్యక్రమాని ఉద్దేశించి సమాజంలో త్రాగు నీటి వలన వచ్చే అనర్థాల గురించి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైన మన గ్రామాల్లో కలుషిత నీటి వలన కాళ్లు కీళ్లనొప్పులతో పాటు తరచూ సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు . సమాజంలో నీటి కాలుష్యం వలన నూటికి ఎనభై శాతం ప్రజలు వ్యాధులకు గురవుతున్నారని గ్రామాలలో సామాజిక నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు ద్వారా శుద్ధి చేసిన నీటిని గ్రామ ప్రజలకు అతి తక్కువ ధరకే అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ మంచినీటిని త్రాగి ఆరోగ్యవంతంగా ఉండాలని కోరుకుంటునట్లు ఆయన అన్నారు.కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు చెవిటి శ్రీను,నాగరాజు, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పోగుల నర్సిరెడ్డి, బ్యాంక్ డైరెక్టర్ మెట్టు భాస్కర్ రెడ్డి, తోట భాస్కర్ రెడ్డి, తోట సుజాత, జ్యోతి, సాగర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం పై హర్షం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయి బాబా

తుంగతుర్తి, మార్చి 6, (ప్రజా జ్యోతి):
రాష్ట్రంలో నిర్వహించినటువంటి మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ రెండు




స్థానాలను గెలుచుకోవడం పై జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలకు ఇదే నిదర్శనం అని ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్స్ మేధావులు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా బిజెపిని గెలిపించారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం లేకుండా పోయిందని ఎద్దేవ చేశారు. ఎన్నిక ఏదైనా బిజెపి విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు, కత్తుల నరేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య, పూసపల్లి శ్రీనివాస్, బొంకూరి నవీన్, పోడేటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కనగల్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త బ్రాంచ్ ప్రారంభం

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త బ్రాంచ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 06(ప్రజాజ్యోతి ప్రతినిధి):
కనగల్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త



బ్రాంచ్ ఏర్పాటు వల్ల కనగల్ తో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె కనగల్ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త శాఖను ప్రారంభించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కనగల్ మండల శాఖ నల్గొండ జిల్లాలో 25వ ది అని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ ఆర్. సత్యనారాయణ తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కర రావు మాట్లాడుతూ కనగల్ మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు తమ బ్యాంకింగ్ సేవలు అందజేయడానికి అత్యాధునిక సౌకర్యాలతో ఈ శాఖను ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఏటీఎం. మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి సౌకర్యాలతో పాటు ఖాతాదారులు ఎస్ టి పి. ద్వారా లోన్లు పొందడం వంటి అనేక సౌకర్యాల్ని తమ బ్యాంకు కలుగజేస్తోందని మండలంలో ప్రతి ఖాతాదారులు ఈ ఆధునిక సౌకర్యాలను తమ బ్యాంకు కలగజేస్తోందని ఈ సౌకర్యాలు అన్ని మండలంలో ఖాతాదారుడు అందుకునేలా చేయటమే తమ లక్ష్యం అని అన్నారు. ఎం ఎస్ ఎం ఈ, రుణాలు వీటితో పాటుగా రైస్ మిల్లు, దాల్ మిల్లు వంటి పరిశ్రమల రుణాలు కూడా అవసరమైన ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు నుంచి తీసుకోవాలని కోరారు. బ్యాంకింగ్ కరస్పాండెంట్ల ద్వారా తమ సేవలను మండలంలోని మారుమూల ప్రాంతాలకు అందజేసేలా తాము ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఏ. మురళీకృష్ణ, చీఫ్ మేనేజర్స్ రాజేశ్వరి, రాజేష్, రఘురాం, బి ఆర్ ఎం కోటేశ్వరరావు, నూతన బ్రాంచ్ శాఖ మేనేజర్ మోహన్, ఎల్డిఎం శ్రామిక్ కనగల్ తహసిల్దార్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ రామాలయానికి అడ్లూరు శివాలయానికి భారీ విరాళం

### మూడు లక్షల ఆరువేల రూపాయలు అందజేసిన నారప రాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య కూతుర్లు హర్షిని మేఘన

### దాతలను అభినందించిన ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు.. ఆధ్యాత్మిక దాతృత్వాలు పుణ్యకార్యాలు

కోదాడ టౌన్, మార్చి 6( ప్రజా జ్యోతి):
ఆధ్యాత్మిక దాతృత్వాలు పుణ్య కార్యాలని కోదాడ రామాలయం ఆలయ



కమిటీ చైర్మన్ నాగు బండి రంగా మరియు అడ్లూరు శివాలయ గుడి నిర్వాహకులు పింగళి నర్సిరెడ్డి అన్నారు బుధవారం కోదాడ పట్టణం పింగళి అమూల్య వీధికి చెందిన ప్రముఖ ఎన్నారై నారప రాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య కూతుర్లు హర్షిని, మేఘన లు కోదాడ రామాలయం అభివృద్ధికి 1 లక్ష,53 వేల రూపాయల విరాళం అందజేసిన సందర్భంగా దాతలను అభినందిస్తూ మాట్లాడారు. ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండి అమెరికాలో స్థిరపడి జన్మభూమి కోదాడకు ఏదో ఒకటి చేయాలని సంకల్పంతో దాచుకున్న డబ్బులను ఆలయానికి విరాళం అందజేసిన హర్షిని మేఘన అభినందనీయుల అని పలువురు కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది ఆలయ అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు అదేవిధంగా అడ్లూరులో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి1



లక్ష యాభై మూడు వేల రూపాయలు దేవాలయ నిర్వాహకులు పింగళి నర్సిరెడ్డికి ఇదే రోజు అందజేశామని దాతలు నారపరాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య తెలిపారు అమెరికాలో స్థిరపడి తన సొంత పుట్టిన ఊరు కోదాడ లోని దేవాలయాల అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ఆలయ నిర్వాహకులు సభ్యులు పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో భవాని నగర్ విరాళాల కమిటీ సభ్యులు సేకు రమేష్ బండారు శ్రీనివాసరావు జూలూరు బసవయ్య సిరంగి నరసింహారావు గరిడేపల్లి లక్ష్మణరావు అవినాష్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి.. ఆ తర్వాతే ఏదైనా

### వేసవి దృష్ట్యా ఎక్కడ కూడా తాగునీటి సమస్య రావద్దు

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

చండూరు మార్చి 6(ప్రజా జ్యోతి):
పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... మునుగోడు నియోజకవర్గంలోని చండూరు చౌటుప్పల్ మున్సిపాలిటీల లలో మౌలిక సదుపాయాల కల్పన, జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై హైదరాబాదులో రెండు మున్సిపాలిటీల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు... ఇప్పటివరకు కొత్తగా నిర్మించిన ట్యాంకులు, పైపులైన్లు వాటి కనెక్టివిటీ, త్రాగునీటి వనరుల లభ్యత పై కులంకశంగా చర్చించారు. 2035 వరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ జనాభా రెండు లక్షలకు పైగా పెరుగుతుందని పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు జరగాలన్నారు... చౌటుప్పల్ పట్టణంలోని రోడ్లన్నీ వెడల్పు చేయాలని 100 ఫీట్ల వెడల్పు, 80 ఫీట్ల వెడల్పు, 50 ఫీట్ల వెడల్పులలో రోడ్లు ఉండేలా ప్రణాళికలు జరగాలన్నారు... చిన్న కొండూరు రోడ్డు ను 80 ఫీట్ల వెడల్పు, తంగడపల్లి వలిగొండ రోడ్లను 100 ఫీట్ల వెడల్పుతో అభివృద్ధి చేసుకోవాలన్నారు... సర్వీస్ రోడ్ల వెడల్పు శాస్త్రీయంగా జరగలన్నారు.. చౌటుప్పల్ పట్టణంలోని ఊర చెరువు అలుగు ద్వారా వచ్చే నీటిని సర్వీస్ రోడ్ కింది నుండి బయటకు వెళ్లేలా ప్రణాళిక లు రూపొందించాలన్నారు. రెండు మున్సిపాలిటీలలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ భవనాలను నిర్మించుకోవడానికి కావలసిన స్థలాలను గుర్తించాలన్నారు. చండూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న డ్రైనేజీ పనులు, తాగునీటి పైపులైన్ల పనుల అభివృద్ధి పై ఆరా తీశారు.. ప్రతి పట్టణంలో



డ్రైనేజ్ చివర తప్పనిసరి గా ట్రీట్మెంట్ ప్లాంట్(ఎస్ డి పి) నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. అభివృద్ధి పనుల ప్రణాళికలు మీరు రూపొందించండి.. వాటికి కావలసిన నిధుల సమీకరణ నేను చూసుకుంటానని అధికారులకు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల అధికారులు పాల్గొన్నారు..

## నల్లగొండ జిల్లా లో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ప్రారంభోత్సవం

నల్గొండ మార్చి 06(ప్రజాజ్యోతి ప్రతినిధి):
నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ గురువారం



నల్లగొండ జిల్లా లో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" (ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్) ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ముఖ్య అతిథులుగా హాజరై, వాహనాన్ని ప్రారంభించారు. ఈ వాహనం ప్రారంభించే ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) పై అవగాహన కల్పించడం, ఆహారంలో కల్తీని గుర్తించే విధానాలను ప్రజలకు అందించడం, అలాగే క్వాలిటీ ఫుడ్ వినియోగం పై ప్రజలను చైతన్యవంతులను చేయడం. హొటల్ యజమానులు, టిఫిన్ సెంటర్లు, ఇతర ఆహార ఉత్పత్తి చేసే వారు పాటించాల్సిన నిబంధనలను తెలియజేయడం. ఈ వాహనం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కూడా ఆహార భద్రత పై అవగాహన కల్పిస్తుంది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "నల్లగొండ జిల్లా ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి, కల్తీ రహిత ఆహారం అందుబాటులో ఉ ఒడేందుకు ఈ వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. అలాగే జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ వి. జ్యోతిర్మయి తెలంగాణ ఫుడ్ సేఫ్టీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్, తెలంగాణ ఆదేశాల మేరకు ఈ వాహనాన్ని నల్గొండ జిల్లాలో కేటాయించారని, ఈ వాహనం ద్వారా స్థానికంగా తక్షణ పరీక్షలు నిర్వహించి, ఆహార నాణ్యతను







నిర్ధారించేందుకు ఉపయోగపడుతుందని, సురక్షితమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించడానికి, మరియు వారిలో ఆహార కల్తీల పట్ల అవగాహన చైతన్యం కల్పించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి పి. స్వాతి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రభాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయునికి ఉత్తమ ఉపాద్యాయుడు అవార్డు

మల్లేపల్లి,మార్చి 6, (ప్రజా జ్యోతి):
ఇండియన్ బ్రిలియంట్ ఓలంపియాడ్ వాళ్ళు ప్రతిష్టత్మకంగా ఇచ్చిన అవార్డు లో మన మల్లేపల్లి పట్టణానికి చెందిన శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్



ఐఐటీ ఫిజిక్స్ ఉపాద్యాయుడు ప్రసాద్ కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం జరిగింది.ఇండియన్ బ్రిలియంట్ ఓలంపియాడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అంథోని రామకృష్ణ మరియు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మల్లెం రమేష్ గారు చేతుల మీదుగా హైదరాబాద్ త్యాగ రాజా గాన సభ ఆడిటరియం లో బహుమతి ప్రధానము జరిగింది. తమ కళాశాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపిన శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి.

## సూర్యాపేటలో నూతనంగా స్వర్ణ శ్రీ జ్యువెలర్స్ ప్రారంభం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 06(ప్రజాజ్యోతి):
సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన బంగారంతో పాటు నమ్మకమైన సేవలను అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన



స్వర్ణ శ్రీ జ్యువెలర్స్ ను సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని పెద్దలు యాద దనేశ్వర్ రావు కోరారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్ లో గండూరి బ్రదర్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణ శ్రీ జ్యువెలర్స్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.సూర్యాపేట జిల్లా ప్రజలకు నాణ్యమైన బంగారాన్ని అందించడమే లక్ష్యంగా స్వర్ణ శ్రీ జ్యువెలర్స్ ప్రారంభించడం జరిగిందన్నారు.తన వద్ద ఆడపడుచులు పురుషుల అభిరుచి మేరకు అన్ని రకాల ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.స్వర్ణ శ్రీ జ్యువెలర్స్ ను పట్టణ ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొల్లె సైదులు,అండెం మధు,ధన్యాకుల లింగయ్య,కట్ల శ్రవణ్,జూలూరి కృష్ణమూర్తి,బాలెంల యాదగిరి,మిట్టగడుపుల రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాఫికో ఇంటీరియలు షాప్ ప్రారంభోత్సవం

### ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 06(ప్రజాజ్యోతి):
సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రాఫికో ఇంటీరియర్ షాపును బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ అదునాతన యుగంలో ప్రపంచమంతా అత్యంత స్పీడుగా



అభివృద్ధి చెందుతున్న తరుణంలో పట్టణాల్లో గృహాలను అందంగా వారికి తగ్గట్టుగా పలు రకాల వసతులతో గృహంలో కిచెన్ లో గాని ఇతర రూమ్స్, హాస్పిటల్స్,షాపింగ్, పార్టీషియన్స్ తో పాటు గృహపకరణాలు వాడుతున్నారు ఎక్కడో హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లకుండా సూర్యాపేట పట్టణంలోని ఇలాంటి షాపులు నిర్వహించడం సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు శుభ పరిణామం అన్నారు ఈ షాపులు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు రఫిక్,మీలా వంశీ,జూలకంటి నాగరాజు,బజ్జూరి శ్రీనివాసు,బెజగం ఫణి,యమ సందీప్,బికుమల కృష్ణ,కుక్కడుపు బిక్షం,కళ్యాణ్,తండు వేణు,తుంగతుర్తి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకుడు యూత్ ఐకాన్ శశికాంత్



(ప్రజా జ్యోతి) ఆర్ సి,మార్చ్ 06 బీర్కూర్. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లోని గాండ్ల సంఘం వెనకాల వారం రోజుల క్రితం భారీ అగ్నిప్రమాదం సంభవించి అగ్నికి 3 ఇండ్లు కాలి బూడిద అవడంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. నిరుపేదలు అయిన పిడుగు శంతవ్వ, సాయవ్వ, గంగామని లకు, యూత్ ఐ కాన్, మియాపురం శశికాంత్ ఒక్కొక్క కుటుంబానికి రెండు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎంఎల్ఏ పోచారం శ్రీనివాసరెడ్డి దృష్టికి పోచారం భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుక వెళ్లానని ప్రభుత్వం నుండి అందవలసిన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సందీప్ పాటిల్, కొరిమే రఘు, పృధ్వి రాజు,ప్రశాంత్,బస్వంత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపుపై బీజేపీ శ్రేణుల సంబరాలు



నాగిరెడ్డి పేట్,మార్చి6(ప్రజాజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి గెలుపుతో బీజేపీ శ్రేణులు మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బిజెపి శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోడీ నాయకత్వంపై విశ్వాసంతో పట్టభద్రులు అంజిరెడ్డిని ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు,రాజమోహన్ రెడ్డి సీనియర్ నాయకులు దేవ్ సింగ్,గోపాల్ గౌడ్, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి కిషన్,ఓబీసీ మండల అధ్యక్షుడు కృష్ణ,బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజా గౌడ్,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు,నాయకులు రాజు, గోపాల్,అనిల్ రెడ్డి శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు సీజ్

– ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (పాల్వంచ) మార్చి 6. గురువారం ఆరేపల్లి వాగు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ పీఎస్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి ట్రాక్టర్లల ఓనర్లులు పైన కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాచారెడ్డి మరియు పాల్వంచ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకొనబడును.

# రక్తానికి ప్రత్యామ్నాయ మార్గం లేదు

– రక్తదానం ప్రాణదానంతో సమానమే

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 6. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో కావ్య (28) గర్భస్రావం కావడంతో అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్లు సూచించడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవా రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని రాజంపేట రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ప్రసాద్ సహకారంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఇప్పటివరకు కనుగొనలేకపోవడం జరిగిందని మానవత్వంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేసినప్పుడే ప్రాణాలను కాపాడగలుగుతామన్నారు. రక్తదానం చేసే రక్తదాతలకు గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ సమస్యలు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేయడం జరిగిందన్నారు. రక్తదాత ప్రసాద్ కు జిల్లా రెడ్ క్రాస్ పక్షాన,ఐవిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

# కురుమలు రాజ్యాధికారం దిశగా కృషి చేయాలి

– కురుమ చైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్



నాగిరెడ్డి పేట్,మార్చి6(ప్రజాజ్యోతి): కురుమలు రాజ్యాధికారం దిశగా కృషి చెయ్యాలని కురుమ చైతన్య సమితి జిల్లా అధ్యక్షులు మామిడి సంజీవ్ అన్నారు.గురువారం నాగిరెడ్డి పేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో కురుమ చైతన్య సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాల్తుమ్మెద గ్రామ కురుమ చైతన్య సమితి అధ్యక్షులుగా బండారి రాములు,ఉపాధ్యక్షులు గా లచ్చుగారి లింగం,వర్కింగ్ ప్రెసిడెంట్ గా లచ్చుగారి రాజు, ప్రధాన కార్యదర్శిగా బండారి మొగులయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమలు రాజకీయంగా ముందడుగు వేయాలని రాజ్యాధికారం దిశగా ప్రతిఒక్కరు ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పేట్ మండల అధ్యక్షులు నార్ల మల్లేష్ కురుమ,మండల నాయకులు అచ్చనపల్లి లింగం,మంత్రి లక్ష్మన్ కురుమ,నారాయణ కురుమ,కడాల భాగయ్య కురుమతదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్
# ద్వితీయ వార్షిక పరీక్షలు ప్రశాంతం

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 6. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా గురువారం నుండి ప్రారంభం అయి ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లాంగ్వేజ్ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 7949 మంది విద్యార్థులకు గాను 7789 మంది విద్యార్థులు హాజరు కాగా, 160 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 7278 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 7137 మంది హాజరు అయ్యారని, 141 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 671 మందికి గాను 652 మంది హాజరు కాగా 19 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు.

# ఎంపీ అరవింద్ దిష్టిబొమ్మను దాహానం చేసిన కాంగ్రెస్ నాయకులు



రెంజల్, మార్చ్ 06(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల ప్రధాన చౌరస్తాలో నిజామబాద్ ఎంపీ అరవింద్ దిష్టిబొమ్మను రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దాహానం చేశారు. ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తిక యాదవ్ మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ అరవింద్, మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేయడం సరైనవి కాదని అన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కేవలం బోధన్ నియోజకవర్గానికి కాదు ఉమ్మడి నిజామబాద్ జిల్లాలో తనదైన ముద్రను చూపించి నిజామబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ అవినీతి మచ్చలేని నాయకుడు సుదర్శన్ రెడ్డి అని నిజామాబాద్ జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల తీసుకువచ్చి జిల్లా దవఖానను అభివృద్ధి పథంలోకి నడిపిన ఘనత కేవలం సుదర్శన్ రెడ్డిదేనని అలాంటి నాయకుడిపై అనుచిత వాక్యాలు చేయడం ఎంపీ అరవింద్ కు తగదని తెలియజేస్తూ ఇలాంటివి మళ్లీ పునరావృతమైతే ఎంపీ అరవిందును రెంజల్ మండలంలో తిరగడానికి అవకాశం లేకుండా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మండల నాయకులు సాయిబాబా గౌడ్, సాయి రెడ్డి, ధనుంజయ్, రాజు, మోహన్, రవి, కిరణ్, శ్రీకాంత్, కృష్ణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల రెండు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి చెలింనించాలి: సీఐటీయూ



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 6. కామారెడ్డి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మిక సంఘం ( సిఐటియు ) జిల్లా అధ్యక్షుడు రాజనర్స్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్ వెంటనే కార్మికులకు ఖాతాలో జమ చేయాలన్నారు. ఉదయం ఐదు గంటల నుండి సిఐటి యు ఆధ్వర్యంలో విధులు బంద్ చేసి మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. గత ఐదు నెలల నుంచి అనేకమార్లు మున్సిపల్ కార్మికుల మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోని వైనాన్ని నిరసిస్తూ గత ఆరు నెలల్లో ఆరుగురు కమిషన్ మారడం ఇక్కడి రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకుల జోక్యం లేకుండా మున్సిపల్ అధికారులు కానీ జిల్లా స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న జిల్లా కలెక్టర్ గాని స్పందించి మున్సిపల్ కార్మికుల రెండు నెలల వేతనాలు ఇవ్వాలని, మున్సిపల్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని , ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కార్మికులపై వేధింపులు మానుకోవాలని, ఇప్పటికీ స్పెషల్ ఆఫీసర్ పాలన కూడా రాజకీయ ఒత్తిళ్లకు లోబడి పని చేస్తున్న మున్సిపల్ అధికారులు రాజ్యాంగ బద్ధకంగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొంతమంది అధికారులకు రాజకీయ నాయకుల తొత్తులుగా గా మారి ఆ అధికారులు మున్సిపల్ కార్మికులైన అట్టడుగు వర్గాలకు చెందిన దళితులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ చెందిన కార్మికులు వీళ్లను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా అధికారుల తీరు మార్చుకోవాలి అనేకసార్లు కమిషనర్ లకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారుల కార్మికులను వేధింపులతో మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ ధర్నా వద్దకు మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి వచ్చి మీ సమస్యలు అయినా రెండు నెల వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ 7%శ్రీ% సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కారం కాకపోతే మెరుపు సమ్మె కైనా సిద్ధమైతమని కమిషనర్ గారితో కార్మికులు కార్మిక నాయకులు ( సీఐటీయూ ) బృందం నాయకులు వారికి తెలియజేశారు. సోమవారం లేదా మంగళవారం నాడు మా జీతాలు రాకుంటే అప్పటికైనా మెరుపు సమ్మెకు వెళ్తామని కమిషనర్ కు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహబూబ్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్, కాత్రియాల ప్రభు, నాయకులు ఎర్రోలు నరసవ్వ, ఎల్లవ్వ, బుధవా, ఎర్రోళ్ల నర్సవ్వ, నడిపి నరసవ్వ, భూదేవి, సావిత్రి, విజయ్ సుమారు 400 మంది కార్మికులు పాల్గొన్నారు.

## ఇండియన్ డెంటల్ అసోసియేషన్
# ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 6. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కామారెడ్డి శాఖ వారి ఆధ్వర్యంలో డెంటిస్ట్ డే ను పురస్కరించుకొనీ గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓరియంటల్ పాఠశాలలో 10 మంది దంత డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు దంతాల ( డెంటల్ ) పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం మందులు అవసరం ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ దంత వైద్య శిబిరంలో డాక్టర్ నిమ్మ అభిషేక్ రెడ్డి, డాక్టర్ కవిత, డాక్టర్ యండి సాజిద్, డాక్టర్ యండి సారా, డాక్టర్ నిమ్మ క్రాంతి, డాక్టర్ నాగరాజ్ యెల్లా, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ రాకేష్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మౌనిక పాఠశాల ప్రిన్సిపాల్ మురళి రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గెరిగంటి లక్ష్మినారాయణ, పాఠశాల టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గెలుపుపై బీజేపీ శ్రేణుల సంబరాలు



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 06 పెద్ద కొడపగల్ మండల కేంద్రములో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయుల బీజేపీ అభ్యర్థి మాల్క కొమురయ్య గెలుపుతో బీజేపీ శ్రేణులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బిజెపి శాఖ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోడీ నాయకత్వంపై విశ్వాసంతో పట్టభద్రులు అంజిరెడ్డిని ఓట్లు వేసి, ఉపాధ్యాయు మల్కా కొమురయ్యను గెలిపించారని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ పటేల్, సుభాష్,జైత్రం, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీలో అగ్నిప్రమాదం..
# అగ్నికి ఆహుతి అవుతున్న అడవి తల్లి

– పట్టించుకోని అటవీశాఖ అధికారులు!



నాగిరెడ్డి పేట్,మార్చి6(ప్రజాజ్యోతి): నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ శివారులోని అటవీ ప్రాంతంలో గురువారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి పెద్ద ఎత్తున మంటలు చెలరేగియాయి..అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం జరగడం ఇది ఒక్కసారే కాదు.ఇంతకు ముందు కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఫిబ్రవరి 20వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి కొంత మేరకు నీలగిరి చెట్లు కాలిపోయిన విషయం తెలిసిందే.వేసవి కాలం ప్రారంభం కావడంతో చెట్లు ఆకులు రాలి ఎండకు ఎండి అగ్గి పడగానే మంటలు చెలరేగుతున్నాయి. గత పదిహేను రోజుల్లో దాదాపు ఐదు సార్లు అటవీ అగ్నికి ఆహుతులై చెట్లు కాలిపోయాయి.అడవులు కాలడం వలన వన్యప్రాణులకు ప్రాణనష్టం జరుగుతుందని అయినప్పటికీ అటవీ శాఖాధికారులు పట్టించుకోవడంలేదన్నఆరోపణలు వస్తున్నాయి?. అడవిలో అగ్నిప్రమాదం సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నట్టు దాఖలాలు లేవని పశు వులను,మూగ జీవాలను మేపడానికి అటవీ ప్రాంతంలోకి వచ్చిన వ్యక్తులు సిగరెట్,బీడీలను కాల్చివేయడంతో ఈ సంఘటన జరిగి ఉండవచ్చని భావిస్తున్నారే తప్ప ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు.ఇకనైనా అటవీశాఖ అధికారులు స్పందించి అటవీ అగ్నికి ఆహుతి కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## బెల్ట్ షాపులపై దాడులు
# నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు

రాజంపేట మార్చి 6 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని గుండారం గ్రామంలో గురువారం ఎక్సైజ్ అధికారులు అక్రమ మద్యం విక్రయ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్సై దీపిక తెలిపిన వివరాల ప్రకారం, గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో అధికారులు దాడులు చేసి 4.48 లీటర్ల దేశీ మద్యం, 3 లీటర్ల బీరును స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు కుల్తపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది జీవన్, మహేష్, బాలరాజు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



టేక్మాల్ (ప్రజాజ్యోతి): ప్రాథమిక పాఠశాల బొడ్మట్ పల్లి నందు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో హెడ్ మాస్టర్ గా K. నవీన్ కుమార్ ఉపాధ్యాయులుగా, లాక్య శ్రీ,కైకష , జెస్విక, జగదీష్, అఖిల్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సాజిద్ పాషా, ఉపాధ్యాయులు రాణి, శేఖర్ ఎ ఎ పీ సి చైర్మన్ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బడంపెట్ రాచన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ ) కొహిర్ మండలం బడంపేట గ్రామంలో శ్రీ రాచన్న స్వామి సమేత భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం జాతర మహోత్సవములో హాజరై స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించన శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి మార్కెట్ చైర్మన్ లు గుండప్ప, రామకృష్ణ రెడ్డి, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మెంబర్ రామకృష్ణ బంటు, మాజి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, పరమేశ్వర్ పటేల్, యువ నాయకులు మిథున్ రాజ్, దీపక్ అపి, నర్సింలు గ్రామ నాయకులు రఘుపతి రెడ్డి, శ్రీనివాస్, ఏ.రవికుమార్, అజయ్ కుమార్ రాజు, ఆ శివ స్వామి మోహన్, రామకృష్ణ పెంటయ్య, రాజు, నర్సింలు, రచయ్య, ఈరన్న, చంద్రయ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా వెంకటఖాజ దర్గా దర్శనానికి



పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్య సుమారు 30 మంది కలిసి ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ మార్చ్ 5 వట్ పల్లి మండల కేంద్రంలో గల వెంకటఖాజ దర్గ దర్శనానికి పాదయాత్రగా బయలు దేరి వెళ్ళారు. 30 మంది కార్యకర్తలు మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రం కలిగిన టీ షర్టులు దరించి గ్రామంలోని బసవేశ్వరుని విగ్రహం వద్ద పూజలు నిర్వహించి నిర్వహించి యాత్రను ప్రారంబించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఓడిఎఫ్ ఫ్యాక్టరీలో ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. ఇప్పటికే గ్రామంలో రోడ్లు మోరీలు తన స్వంత డబ్బులతో అనేక అభివృద్ధి పనులు చేసానని తెలిపారు.వచ్చే ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా సర్పంచ్ అభ్యర్థి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మండలంలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ పాదయాత్రలో కుమ్మరి లింగయ్య పెద్ద గొల్ల సుభాష్ ప్రభు గ్రామంలోని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెద్ద శంకరంపేట లో బిజెపి కార్యకర్తల విజయోత్సవ సంబరాలు..

* తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయశక్తిగా భారతీయ జనతా పార్టీ..
* బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్..

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని బిజెపి పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ తెలిపారు.. అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయం సాధించిన నేపథ్యంలో గురువారం పెద్ద శంకరంపేట కేంద్రం లో అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసించాలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కూడా బిజెపి విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.. నేడు ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆయన పేరు ప్రతి ఓటర్ నోట్లో వినిపిస్తుందన్నారు.. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండలం ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండల శ్రావణ్ కుమార్ .. బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి.. కొత్తపేట శ్రీశైలం.. మండల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భవిష్యత్తు భాజపాదే

* తెలంగాణ అభివృద్ధి భాజాభాతోనే సాధ్యం
* ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు
* ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు చారిత్రాత్మకం
* అందోల్ నియోజకవర్గ భాజాపా కన్వీనర్ మఠం చంద్రశేఖర్



అందోలు, మార్చ్06 (ప్రజాజ్యోతి): తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు కాలం చెల్లిందని భవిష్యత్తు భాజాపా దేనని ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మనుగడ తెలంగాణలో సాధ్యం కాదని, తెలంగాణ అభివృద్ధి బాజాబాతోనే సాధ్యపడుతుందని అందోల్ నియోజకవర్గ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ పేర్కొన్నారు. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా తరపున పోటీ చేసిన మల్కా కొమురయ్య, అంజిరెడ్డి లు గెలుపొందిన సందర్భంగా మఠం చంద్రశేఖర్ గురువారం మీడియాతో మాట్లాడుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన పార్టీలను తెలంగాణ ప్రజలు త్వరలోనే బొంద పెడతారని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు అందుకు నిదర్శనమని సూచించారు. భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థుల గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అబద్దాలతో నిర్మించిన ఈ గారడీ ప్రభుత్వం పేక మేడ లాంటిదని, అది ఏ క్షణమైనా పడిపోవడం ఖాయమని అన్నారు. అమలు సాధ్యం కానీ హామీలు ప్రచారం చేసి అధికారం చెజెక్కించుకున్న కాంగ్రెస్ ఆ హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని అందువల్లే ప్రజలు తిరగబడుతున్నారని, తమ అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారని అందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా భావించవచ్చని అన్నారు.

**-కలిసికట్టుగా పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించిన విజయం స్ఫూర్తితో కార్యకర్తలు, నాయకులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడిందని అందువల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని అన్నారు. స్థానిక సంస్థల్లో ఓటమి తప్పదని నెపంతో ఈ ప్రభుత్వం స్థానిక సంస్థల నిర్వహణకు సంసిద్ధత చూపడం లేదని ఎద్దేవా చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిజెపి పార్టీ మంచి ఫలితాలు సాధిస్తుందని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఘోర పరాభవం తప్పదని జ్యోతిష్యం చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందోలు నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అత్యధిక స్థానాలు గెలుచుకోవడానికి క్షేత్ర స్థాయి లో కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేసి మంచి ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## సిర్గాపూర్ పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం

* విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల విశేషం
* విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడమే మా లక్ష్యం
* విద్యార్థులే డిఈఓగా ఆర్థన్, ప్రధానోపాధ్యాయురాలు భవాని, కలెక్టర్ వరుణ్, ఎంఈఓ ఫయజ్, పాఠశాల ఉపాధ్యాయ బృందంగా విద్యార్థులు



సిర్గాపూర్ మార్చి 06(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉన్నత అధికారులుగా మారిన వేళ డిఈవోగా ఆర్థన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ...స్వయం పాలనా దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరం బాధ్యతలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే మా లక్ష్యమని అన్నారు. అదే విధంగా మా పాఠశాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని మా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్నిచిన ప్రధానోపాధ్యాయులు రెడ్డి, ఉపాధ్యాని ఊధ్యాయులు వెంకన్న, మల్లయ్య, అనిల్, భవాని, రజితకు ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు భేష్



**జిల్లాలో విద్యుత్ సరఫరా నిరంతరాయం**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్, పాపన్నపేట (ప్రజాజ్యోతి ) 06 గురువారం 2025 ,మెదక్ జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు హర్షనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండ లంలో మిన్పూర్ 220/132 కెవి సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ ఎస్.ఈ. శంకర్ సంబంధిత విద్యుత్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో రానున్న వేసవిలో డిమాండ్ కు అణుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధిస్తున్నాయని కితాబు పలికారు పాపన్నపేట మండలం మిన్పూర్ 220/132 కె వి సబ్టేషన్ ద్వారా జిల్లాలో 33/11 కె వి, 18 సబ్ స్టేషన్లకు నిరంత రాయంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవసాయ రైతుల అభిప్రాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్ర మంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . సానుకూల స్పందనతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్శాఖ అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహించ కూడదని సూచించారు . విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కరించాలన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ను అందించాలన్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ బాషా, సబ్ డివిజనల్ ఏ.ఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

* క్షేత్ర స్థాయిలో ఇబ్బంది లేకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలి
* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి-06, ఈ వేసవిలో నీటి సరఫరాలో అంతరాయం లేకుండా, క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ హాలులో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఎస్సీ ట్రాన్స్కో శంకర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్స్ రవీంద్ర కుమార్, శివ దయాల్ మండల ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తాగునీటి సంబంధించి గ్రామస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని గ్రామాల్లో, మండలాల్లో ,మున్సిపాలిటీల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారుల చర్యలు చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగలన్నారు . త్రాగునీటి పంపిణీలో సమస్యలు ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు ద్వారా నీటిని సరఫరా చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి గృహిణులను అడిగి నీటి సరఫరా గురించి అడిగి వేసవిని దృష్టిలో పెట్టుకొని పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఎక్కడైనా పైప్ లైన్ పాడైతే సంబంధిత శాఖ అధికారులతో పనులు చేయించాలని పేర్కొన్నారు. ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీలు గ్రామాల్లో ప్రతినిత్యం పర్యటించాలని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో వేసవిలో నీటి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, క్లోరినేషన్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముందుకు సాగాలన్నారు.ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు. వాతావరణ అసమతుల్యత వల్ల వర్షాలు పడే అవకాశం ఉంటే టార్ఫ్లైన్ సీట్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలకు పనిచేసే దగ్గర త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లా ఆస్పత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులు అందుబాటు ఉంచుకోవడంతోపాటు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకుని సన్ స్ట్రోక్ సోకిన వారిని ప్రాథమిక చికిత్సలు ఎలా చేయాలనే దానిపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు.

క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వర్కర్స్ కు వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని పని వేళలో మా ర్పులు చేయాలన్నారు.నిరంతరాయ విద్యుత్ సరఫరాపై మున్సిపాలిటీలు, గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఎదుర్కొంటే విద్యుత్ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, డబ్ల్యూ ఎస్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సి ఎన్నికల విజయోత్సవ సంబరాలు



**స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం**
**అధ్యక్షుడు పంతులు హరీష్**

కొల్చారం (ప్రజాజ్యోతి ) భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ గారి అంజిరెడ్డి భారీ విజయానికి మద్దత్తు చేసిన పట్టభద్రులకు మండల అధ్యక్షుడు పంతులు హరీష్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మండలంలోని ఏడుపాయల టీ జంక్షన్ వద్ద పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పంతులు హరీష్ మాట్లాడుతూ ఈ విజయం తెలంగాణ ప్రజలకు సంబంధించిందని భారతీయ జనతా పార్టీకి తెలంగాణ ప్రజలకు పేగు బంధం ఉందని అలాగే కాంగ్రెస్ పార్టీ యొక్క సంవత్సరంనర పాలనలో చేసిన అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయమైన తీర్పు ఇచ్చారనిపేర్కొన్నారు.అలాగే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అలాగే రైతులకు జేస్తున్న ఇబ్బందులను ,నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చేసిన మోసాని, అలాగే నిరుద్యోగుల కడుపు కొడుతున్న విధానాన్ని ప్రజలకు తెలియజేస్తూ గ్రామాలలో ఎండగట్టి స్థానిక సంస్థలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దుర్గయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు పల్లె రవికాంత్,సంతోష్, రవిగౌడ్,వివిధ గ్రామాలకు చెందిన సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గంగమ్మ దేవి నూతన విగ్రహ ప్రతిష్ట



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని కాధ్లూర్ లో నూతనంగా గంగమ్మ గుడి నిర్మించడం జరిగింది. గురువారం రోజున గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ మరియు గజ స్థంభం స్థాపన వేద పండితులు మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాతలను ,పలువురిని శాలువాతో సన్మానించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సుబేదార్ మాన్ కిషన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడికి సంభందించిన ఎలాంటి అభివృద్ధి అయిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారం తో చెపిస్తాము అని ఆయన అన్నారు. సీనియర్ నాయకులు సుధాకర్, మాజీ సర్పంచ్ పాపయ్య, విఠల్ గౌడ్, సర్వని లక్ష్మణ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగి రాజేందర్, ఉపాధ్యక్షులు సత్తయ్య,నిఖిల్, నీలా అశోక్, కొరవటి పాపయ్య, నాయి కోటి హరిప్రసాద్, నాదరి సాయిలు, ఒబలి మల్లేశం, మెడవైన విట్టల్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జనతా ఫ్రిడ్జ్ వినియోగంపై అవగాహన సదస్సు

* ఆర్ఏడబ్ల్యూఇపి లో భాగంగా సదస్సు నిర్వహించిన సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు



అందోలు, మార్చ్ 06 (ప్రజా జ్యోతి): గ్రామీణ పని అనుభవ కార్యక్రమం లో భాగంగా మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో జనతా ఫ్రిడ్జ్ వినియోగంపై సైఫాబాద్ కమ్యునిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు సదస్సు నిర్వహించారు. గురువారం గ్రామంలోని చర్చి వద్ద నిర్వహించిన సదస్సులో సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు జనతా ఫ్రిడ్జ వినియోగం గురించి ప్రయోగాత్మకంగా వివరించి చెప్పారు. జనతా ఫ్రిజ్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ జనతా ఫ్రిడ్జ్ రూపకల్పన గురించి గ్రామ ప్రజలకు వివరిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. జనతా ఫ్రిజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించటంత్తోపాటు పర్యావరణహితమైనదని సూచించారు. విద్యార్థులు జనతా ఫ్రిజ్ మోడల్ను ప్రదర్శించి, దీనికి సంబంధించిన విశేషాలను చార్ట్లలతో వివరించారు. ఈ ప్రదర్శన ద్వారా విద్యుత్ లేకుండానే తక్కువ ఖర్చుతో పండ్లు, కూరగాయలు, పాలు తదితరాలు తాజాగా ఎలా ఉంచుకోవచ్చో గ్రామస్తులకు వివరించారు. గ్రామ ప్రజల నుండి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. చర్చి ప్రాంగణంలో నిర్వహించ్చిన కార్యక్రమ్మంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జనతా ఫ్రిజ్ పర్యావరణ పరిరక్షణలో కూడిన పరిష్కారమని పేర్కొంటూ, ఈ తరహా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ జనతా ఫ్రిడ్జ్ వాడడం వల్ల కలిగే ఉపయోగాలు ప్రజలు తప్పక తెలుసుకోవాలని గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు.

## విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )06 గురువారం 2025, విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో పీఎం విశ్వకర్మ పథకంపై అధికారులు, అమలు కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులవృత్తిదారుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ప్రారంభించారని, టైలరింగ్, బార్బర్, భవన నిర్మాణ,ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పీపుల్స్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

• అందరు సద్వినియోగం చేసుకోవాలి

• గ్లోబల్ యువతరం ఫౌండేషన్ ప్రతినిధులు




**తాండూర్ మార్చ్ 6 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం పీపుల్స్ డిగ్రీ కళాశాలలో గ్లోబల్ విజన్, యూత్ఫుల్ మిషన్, గ్లోబల్ యువ తరం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 12న నిర్వహించే జాబ్ మేళాకు అభ్యర్థులు 10 వ తరగతి,ఇంటర్,డిగ్రీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతోపాటు ఆధార్ కార్డు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పీపుల్స్ డిగ్రీ కళాశాలలో జరిగే మెగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు.శ్రీ జాబ్ రోల్స్,ఫైనాన్షియల్ అనలిస్ట్,యూ.ఎస్. ఐటీ రిక్రూటర్, బ్యాంకింగ్,సేల్స్ నాన్- వాయిస్,మార్కెటింగ్ లలో అరతలను బట్టి ఎంపిక చేసే ప్రక్రియ ఉంటుంద న్నారు.ఎంపిక చేయబడిన అభ్యర్థులకు రూ 15 వేల నుండి రూ 35 వేల వరకు నెలసరి వేతనం చెల్లిస్తారన్నారు.కాపీస్టన్ సర్వీసెస్ లిమిటెడ్ ఐఐఎఫ్ఎల్, హెచ్ఆర్ హెచ్,హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు జెనపాక్ట్,ఎం ముతూట్ ముతూట్ ఫైనాన్స్,జీనియస్ వంటి ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్ 9652100321,8465970580లకు సంప్రదించాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా “లిటిల్ కిడ్జ్ కేర్ సెంటర్” ప్రారంభం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 6(ప్రజా జ్యోతి :** 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ -2 రింగ్ రోడ్డు వద్ద డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన “లిటిల్ కిడ్స్ కేర్ సెంటర్” ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరిష్, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, సురేందర్ రెడ్డి, రమణా రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్ జగన్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివనగర్ లో సమస్యలపై పాదయాత్ర నిర్వహించి అనంతరం జిహెచ్ఎంసి నిధులతో వేసే సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించినారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లను నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివానగర్ అధ్యక్షులు నాగరాజు, డ్.విట్టల్, ఆజం, భాస్కర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, అజర్, ధర్మారావు, రాజు, కయ్యం, సంపత్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 06 (ప్రజా జ్యోతి) :** ప్రతి విద్యార్థి చదువుతోపాటు శాస్త్ర విజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రముఖ సైంటిస్ట్ విజయ్ కుమార్ అన్నారు.శ్రీ చైతన్య పాఠశాల కేశవ పురి బ్రాంచ్ లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సైంటిస్ట్ విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామూహిక అంశాలు టెక్నాలజీలో వస్తున్న మార్పులపై విద్యార్థులకు కనీస అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో వారికి ఉపయోగపడతాయి అన్నారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల కేశవపురి బ్రాంచ్ విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన అంతరిక్ష నమూనాలు ప్రాజెక్టు నమూనాలను ఆయన పరిశీలించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులలో దాగి ఉన్న విద్య వైజ్ఞానిక సృజనాత్మక విలువల గురించి సర్ సివి రామన్ జయంతినీ విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.విజ్ఞాన శాస్త్రానికి ఆయన అందించిన సేవలు నేటి సమాజంలో విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్, ఆర్ ఐ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ కోఆర్డినేటర్ సోమేశ్వరి, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి భాగ్యలక్ష్మి, డీన్ అలీ అహ్మద్, ప్రైమరీ ఇన్చార్జి కవిత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ మాలతి, ఏవో శేఖర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగు రైతులతో నేడు ముఖాముఖి

• మండల వ్యవసాయ అధికారి రవినాథ్

• మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ముఖాముఖి



**యాచారం, మార్చి 06 (ప్రజాజ్యోతి):** కూరగాయల ఆకుకూరలు సాగు చేసే రైతులతో నేడు శుక్రవారం ముఖాముఖి నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవినాథ్ గురువారం తెలిపారు. తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ సౌజన్యంతో చౌదర్పల్లి, మొండిగౌరెల్లి, గడ్డమల్లయ్యగూడా కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసే రైతులకు పైలెట్ ప్రాజెక్టు ద్వారా మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఉదయం 10 గంటలకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కూరగాయలు, ఆకుకూరలు సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేయాలన్నారు. కూరగాయలు, ఆకుకూరల తోటల్లో నాణ్యమైన అధిక దిగుబడిని పొందేలా వ్యవసాయ అధికారులు సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులంతా సకాలంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ..!

• షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, మార్చ్ 06(ప్రజాజ్యోతి) :** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన రంగు రాణి చాకలి మల్లమ్మ తోట నీరజ యాదమ్మ కు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవపేట రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్, జ్ఞానేశ్వర్, జంగయ్య, మహిపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలలో ధరల పట్టిక తప్పనిసరి

• ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు రసీదులు ఇవ్వాలి

• జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి






**తాండూర్ మార్చ్ 6 ప్రజా జ్యోతి :** ఎరువుల (ఫర్టిలైజర్) దుకాణాదారుల ద్వారా ఎరువులు, రసాయన మందులు కొనుగోలు చేసిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలను తెలియజేస్తూ (బిల్లు) రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి సూచించారు. గురువారం రోజు తాండూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో తాండూర్ సబ్ డివిజన్ పరిధిలోని తాండూర్, తాండూర్ పట్టణం, యాలాల బషీరాబాద్, పెద్దేముల్ ఫర్టిలైజర్ ఎరువుల దుకాణదారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబి,ఖరీఫ్ సీజన్లలో ఎరువులు, రసాయన మందులు కొనుగోలు చేసిన రైతులకు రికార్డు ప్రకారం కొనుగోలు చేసిన రైతులకు ఎరువులు రసాయన మందుల వివరాలను తెలియజేస్తూ ధరల రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎరువులు, రసాయన మందుల విక్రయాలు చేపట్టాలని దుకాణదారులకు సూచించారు. అదేవిదంగా ధరల పట్టిక స్టాక్ వివరాలను తెలిపే బోర్డును రైతులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.ఫర్టిలైజర్ దుకాణాలలో గుర్తింపు పొందిన విత్తనాలు కంపెనీ వివరాలతో కూడినటువంటి సమాచారం తప్పనిసరిగా తెలియపరిచే విధంగా సూచిక బోర్డుపై ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో తాండూర్ ఏడిఏ రుద్ర మూర్తి, వ్యవసాయ అధికారులు కొమురయ్య, పవన్, వనిత, శ్వేత, ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాలకు చెందిన నిర్వాహకులు ఉన్నారు.

## ఫోటో దిగిన ప్రదేశంలోనే ఇండ్లు నిర్మించుకోవాలి

• ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం • కొలతల ప్రకారమే ఇండ్ల నిర్మాణం చేపట్టాలి • ఎంపీడీవో విశ్వప్రసాద్



**తాండూర్ మార్చ్ 6 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గం లోనే పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన చెన్గేష్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు చేపట్టేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు రంగం పల్లి వెంకటేష్,శ్రీశైలం గౌడ్,రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,బంటు ఆశప్ప, పంచాయతీ కార్యదర్శి వీరప్పలకు సూచించారు. గురువారం రోజు తాండూరు మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీఓ ఛాంబర్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా ఎంపిక చేసిన గ్రామంలో 144 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు చేపట్టెందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచిం చారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు తగిన సమాచారం అందజేస్తామని చెప్పారు.

## తెలంగాణలో దేవుని సంఘము'హోల్డ్ హోప్! ప్రచార కార్యక్రమము నిర్వహణ

'ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం'ను పురస్కరించుకొనుటకు 30 దేశాలలోని బలహీన వర్గాలకు ఆహారం మరియు రోజువారీ అవసరాలు అందించబడెను




**కుత్బుల్లాపూర్ మార్చ్ 6(ప్రజా జ్యోతి :** దేవుని సంఘము ప్రపంచ పరిచర్య సంస్థ(జనరల్ చైర్మన్ పాస్టర్ జూ-చియోల్ కిమ్, ఇకపై దేవుని సంఘము అని పిలుస్తారు) ప్రపంచవ్యాప్తంగా మన పొరుగువారి జీవితానికి ఆశను అందించుటకు ప్రపంచవ్యాప్తంగా 'హోల్డ్ హోప్! ప్రచారకార్యక్రమమును ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం (ఫిబ్రవరి 20) జ్ఞాపకార్థం నిర్వహించారు'.' హోల్డ్ హోప్!' అనే అర్థాన్ని కలిగి ఉన్న ఈ ప్రచార కార్యక్రమము 5వ తేదీన హైదరాబాద్లో కూడా జరిగింది. దేవుని సంఘం విశ్వాసులు హైదరాబాద్ కమ్యూనిటీ హాల్ను సందర్శించి 25 సెట్ల ఆహారమును పంపిణీ చేశారు. ప్రతిడబ్బాను 3కిలోల బియ్యము, 3 కిలోల కంది పప్పు, 3 కిలోల చక్కెర, 5కిలోల పిండి మరియు 1 లీటరు నూనెతో జాగ్రత్తగానింపారు. ఈ కార్యక్రమానికి దేవుని సంఘం ప్రతినిధులు మరియు ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎక్స్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమాజాన్ని తల్లి ప్రేమతో మెల్కొల్పుతూ పేద ప్రజలకు ఆహార సమాగ్రి ద్వారా పొరుగు వారి పట్ల ఆ ప్రేమను కనబరుస్తున్న వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ ఒక అద్భుతమైన సంఘం అని ఆయన పెర్గొన్నారు." విరాళంగా ఇచ్చిన వస్తువులను తార్నక ప్రాంతంలోని 25 మున్సిపాలిటీ సింబ్బందుల కుటుంబాలకు అందజేశారు.

## అకౌంటెంట్ నిర్వచనంలో కాస్ట్ అకౌంటెంట్' చేర్చాలని విజ్ఞప్తి




**శేరిలింగంపల్లి,మార్చి 06 (ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 13, 2025న ప్రవేశ పెట్టిన ఆదాయపు పన్ను బిల్లును స్వాగతిస్తున్నామని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ లిపింది.ఇది భారతదేశంలో ఆరు దశాబ్దాల నాటి ప్రత్యక్ష పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయడానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా గుర్తిస్తున్నాం.ఈ బిల్లు నిబంధనలు సమీకరించడం, వాడుకలో లేని నిబంధనలు తొలగించి, పారదర్శకమైన చట్టపరమైన వ్యవస్థను నెలకొల్పే దిశగా ఉంది. దీని ద్వారా వివాదాలు తగ్గించడం, స్వచ్ఛంద పన్ను చెల్లింపు మెరుగుపరచడం అనే ప్రభుత్వ సంకల్పం స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ఇది 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' లక్ష్యాన్ని సాధించడానికి ప్రాథమిక నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాలన్న సంకల్పాన్ని తెలియజేస్తుంది. ఈ సందర్భంగా ఐసీఎంఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్పర్సన్ సీఎంఏ డాక్టర్ లావణ్య కందూరి మాట్లాడుతూ 2025 ఆదాయ పన్ను బిల్లును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఇది సులభతర వ్యాపారానికి, పన్ను చెల్లింపుదారులకు అనుకూలమైన పన్ను వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ నిబద్ధతను స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. వికసిత్ భారత్‌ట2047 లక్ష్యాన్ని సాకారం చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నామన్నారు. పన్ను విధానం, అనుసరణ, వ్యయ నియంత్రణ, ఆర్థిక, వ్యూహాత్మక ప్రణాళికల వంటి ముఖ్యమైన రంగాల్లో కాస్ట్ అకౌంటెంట్ల నైపుణ్యాన్ని గుర్తించాలన్నారు. ఆదాయ పన్ను బిల్లు 2025లోని సెక్షన్ 515(3)(బీ) ప్రకారం.. 'అకౌంటెంట్' నిర్వచనంలో 'కాస్ట్ అకౌంటెంట్'ను చేర్చాలని లోక్‌సభకు సమగ్రమైన మెమోరాండం సమర్పించామని తెలిపారు. 2013 కంపెనీల చట్టం ప్రకారం అంతర్గత ఆడిటర్లుగా అరత పొందామన్నారు. ఇది మా నైపుణ్యాన్ని మరింత రుజువు చేస్తుందని తెలిపారు.ఆదాయపు పన్ను, జీఎస్టీ, ఖాతాలు, బ్యాంకింగ్, ఫైనాన్స్, కాస్ట్ %ఇ% మేనేజ్‌మెంట్ అకౌంటింగ్, ఆడిటింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, స్ట్రాటజిక్ రిస్క్ మేనేజ్‌మెంట్, కార్పొరేట్ చట్టాలు, అంతర్జాతీయ పరీక్షల ప్రమాణాలు మొదలైన అన్ని రంగాలను విస్తృతంగా కవర్ చేసే సీఎంఏ కరికులం ద్వారా మా నిపుణుల పరిజ్ఞానం ద్వారా అకౌంటెంట్ల నిర్వచనంలో చేర్చాలన్న డిమాండ్ మద్దతు ఇస్తుంది. అంతర్జాతీయ పరీక్షా ప్రమాణాలను అనుసరిస్తూ సీఎంఏలు ప్రొఫెషనల్ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటారు. కంపెనీల చట్టం 2013 ప్రకారం.. సీఎంఏలు అంతర్గత ఆడిటర్లుగా గుర్తింపు పొందారు.వీరు సూక్ష్మ విశ్లేషణలో నిపుణులు తద్వారా ప్రభుత్వ ఖజానాకు నష్టాన్ని నివారించేందుకు ఆదాయపు పన్ను విభాగంలో పని చేసే ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. ప్రస్తుతం ఆదాయపు పన్ను చట్టంలో టాక్స్ ఆడిట్ అనేది నిజమైన ఆడిట్ కాదు, ఇది ఇప్పటికే ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికల నుంచి పన్ను సంబంధిత డేటాను సంకలనం చేయడమే. సుప్రీం కోర్టు సివిల్ కేసు 29 (2021) లో పేరా 27 లో పేర్కొన్న ప్రకారం.. సీఎంఏలు సమర్థంగా సంకలనం చేయగల సామర్థ్యం కలిగి ఉంటారు. 2025 ఆదాయపు పన్ను బిల్లు, సెక్షన్ 515(3)(బీ) లోని 'అకౌంటెంట్' నిర్వచనంలో సీఎంఏలను చేర్చాలి. ఈ కార్యక్రమంలో ఐసీఎంఏఐ హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి సీఎంఏ ఖాజా జలాలుద్దీన్, ఐసీఎంఏఐ కేంద్ర మండలి సభ్యులు సీఎంఏ డాక్టర్ కేసీహెచ్ ఏవీఎస్ఎన్ మూర్తి ఉన్నారు.

## వనస్థలిపురంలో ఘనంగా రేమాండ్ ఏకె.ఫ్యాషన్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 06 (ప్రజా జ్యోతి) :** వనస్థలిపురం ఎన్జీవోఎస్ కాలనీ కోటక్ మహేంద్ర బ్యాంక్ ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన రేమాండ్ ఏకే ఫ్యాషన్ షో రూమ్ నుమునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేమాండ్ షోరూం నిర్వాహకులు అమిత్ రెడ్డితో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు. షో రూమ్లో జ్యోతి ప్రజ్వలన గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కస్టమర్లను ఆకర్షించేలా నాణ్యత తో కూడిన బ్రాండెడ్ సెలెక్టెడ్ ఐటమ్స్,వివాహ సమయంలో వరుడికి కావలసిన వస్త్రాలు నువనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు నిర్వాహకులు అమిత్ రెడ్డి ఇక్కడ షో రూమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వినియోగదారులను ఆకట్టుకుంటూ షోరూం దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం నిర్వాహకులు అమిత్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులందరికీ నాణ్యతతో కూడిన వస్త్రాలను సరసమైన ధరలకు అందించేందుకు షోరూం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి,సుంకోజు రమేష్ చారి,లింగస్వామి లను షోరూం నిర్వాహకులు అమిత్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## మోత్కూల గూడ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ధ్వజస్తంభం దాత

• ఈదులపల్లి గ్రామ టిఆర్ఎస్ యువ నాయకులు,(పిఎసిఎస్) డైరెక్టర్ ముత్యాల నరసింహులు గౌడ్

• ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ధ్వజస్తంభం దాత నరసింహ గౌడ్ని అభినందించారు



**నందిగామ, మార్చ్ 06(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం, మోత్కూల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ఈదుల పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువ నాయకులు,,(పిఎసిఎస్ ) డైరెక్టర్ ముత్యాల నరసింహులు గౌడ్ తమ వంతు మోత్కూల గూడ శ్రీ వీర ఆంజనేయస్వామి ఆలయానికి ధ్వజస్తంభం దాత మన గ్రామాలకి ఎలాంటి సమస్య వచ్చిన నేనున్నానని ప్రజలకు భరోత్సవిస్తూ ముందుకు వెళుతున్న టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని హనుమంతుని కృప అందరి పై ఉండాలని అంటూ తన పూర్వజన్మ సుస్మితంగా భావించారు.

ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మోత్కూల గూడ హనుమాన్ ధ్వజస్తంభం దాత నరసింహ గౌడ్ ని ఘనంగా శాలువా తో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి,గ్రామ పెద్దలు, యువకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనుల పరిశీలన



**పరిగి, మార్చి 06 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని సాలె పూల బాట తండాలో జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న భూమి చదును పనులను గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం ఏ కరీం సందర్శించారు. ఈ క్రమంలో భూమి చదును చేయుటలో కూలీల హాజరును వెరిఫికేషన్ (మాస్టర్ రోల్ కాల్) చేయడం జరిగింది దీనిలో నేడు 66 మంది కూలీలు హాజరు కావడం జరిగిందని, కూలీలకు రోజు 300 రూపాయలు వచ్చేటట్లు కొలతల ప్రకారము పనిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూచించారు. అదేవిధంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబము పనికిరావాలని అలాగే వారికి పనులు కల్పించాలని టెక్నికల్ అసిస్టెంట్ తోపాటు ఫీల్డ్ అసిస్టెంట్ లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్ గౌడ్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లప్ప హాజరైనారు.

## ఆస్తి పన్ను సకాలంలో చెల్లించండి

• పురపాలక కమిషనర్ వెంకటయ్య



**పరిగి, మార్చి 06 (ప్రజాజ్యోతి):** పరిగి పురపాలక పరిధిలోని గృహ, వాణిజ్య యజమానులు 2024-2025 సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను, బకాయిలు మార్చి 31 లోపు చెల్లించాలని పురపాలక కమిషనర్ వెంకటయ్య తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పన్ను చెల్లింపు లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్తి పన్ను చెల్లించి పురపాలక అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## నడిరోడ్డుపై మురుగునీటి నిలువ

• అంగన్వాడి చిన్నారులకు ఇబ్బందులు





**తాండూర్ మార్చి 6 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చింతామణి పట్నం గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి వెళ్లే రోడ్డులో మురుగునీటి నిల్వ ఉండడంతో చిన్నారులతో పాటు పరిసర ఇండ్లకు చెందిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నడిరోడ్డు పైన మురుగునీటి నిల్వ ఉండడంతో మురుగునీటిపై ఉన్న దోమలు ఇళ్లలోకి వెళ్లి రాత్రి వేళలో నిద్ర లేకుండా చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల వలన విషయ జ్వరాలు వస్తాయనే భయంతో దిన దిన గండంగా గడుపుతున్న మన్నారు. మురుగునీటి నిలువను తొలగించేందుకు ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో దారిలోనే నిలిచిపోయి దుర్వాసన వేద జల్లుతుంది అన్నారు. ఇంత జరిగిన కూడ ఎవ్వరికి చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందని చెప్తున్నారు. అదే దారిన వెళ్లే పాఠశాల విద్యార్థులు అంగన్వాడి చిన్నారులు సైతం ఇబ్బందితో వెళుతున్నారు. ఇండ్ల మధ్యన మురుగునీరు నిలిచిపోయి ఇంత సమస్య ఉన్నా కూడా సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకుండా పంట పొలాలకు వెళ్ళే దారిలో సిసి రోడ్డు నిర్మాణం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

## పంట పొలాల వరకు సిసి రోడ్డు నిర్మాణం



**తాండూర్, మార్చి 6 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చింతామణి పట్నం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు ఐదు లక్షలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణం పనులు స్థానిక గ్రామపంచాయతీ నుండి పంట పొలాల వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులు గురువారం రోజు చేపట్టారు. గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణంలో భాగంగా సిసి రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం దశలవారీగా గ్రామంలోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కలువల నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.

## వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**తాండూర్ మార్చ్ 6 ప్రజా జ్యోతి :** ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా చేవెళ్ళ మండలం అంతారం గ్రామ శివారులో గల సిటీ గేట్ అడ్వాంటీర్ గార్డెన్ లో తాండూర్ మండలం కోట బాస్పల్లి గ్రామానికి చెందిన సిరిగిరిగిపేట్ వీరేందర్ రెడ్డి సోదరుడి కుమారుడు అవినాష్ రెడ్డి,శృతి నూతన దంపతుల వివాహ వేడుకలతో పాటు తాండూరు పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకలలో తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పలువురు నాయకులు తో పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ వేడుకలలో వీరేందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, స్వరూప రెడ్డి, రాజేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, బంధువులు అభిమానులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## తాండూరు డిఎల్పిఓగా బాధ్యతలు చేపట్టిన రతన్ సింగ్




**తాండూర్ మార్చ్ 6 ప్రజా జ్యోతి :** తాండూరు సబ్ డివిజన్ పంచాయతీరాజ్ (డిఎల్పి ఓ) అధికారి శంకర్ నాయక్ బదిలీపై వెళ్లడంతో ఆ స్థానం ఖాళీగా ఏర్పడింది. దీంతో పెద్దేముల్ మండల ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న రతన్ సింగ్ కు తాండూరు డిఎల్పిఓ గా ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించిందని చెప్పారు. దీంతో పెద్దేముల్ ఎంపిఓ తో పాటు అదన బాధ్యతలు తీసుకున్నానని చెప్పారు. దీంతో తాండూర్ మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు డి ఎల్ పి ఓ గా అదనపు బాధ్యతలు తీసుకున్న రథర్ సింగ్ ను సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు.

# పసుపు రైతులను ఆదుకోవాలి..

## - పసుపు కు కనీస మద్దతు ధర రూ.15వేలు కలిపించాలి - రైతు ఐక్యవేదిక నాయకుల డిమాండ్..

మల్లాపూర్ మార్చి 06,ప్రజాజ్యోతి
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద మార్కుఫెడ్ ద్వారా పసుపు ను15 వేల కనీస మద్దతు ధర కల్పిస్తూ బోనస్ అందజేయాలని రైతు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.. గురువారం మల్లాపూర్ మండల కేంద్రంతోపాటు, కొత్త ధాం రాజ్ పల్లి గ్రామాల్లోని రైతులను కలిసి మార్చి11వ తేదీన చేపట్టబోయే మహాధర్న కార్యక్రమం గురించి చర్చించారు.ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే సీజన్లో 16 వేల నుండి 18 వేల రూపాయలు వరకు పసుపు ధర పలికిందని ఈ సంవత్సరము ఎనిమిది వేల నుండి పదకొండు వేలు వరకు ధర పలుకుతుంది,గత సంవత్సరానికి ఇప్పటికి సగానికి సగం ధర పడిపోవడం జరిగిందన్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ విధంగా కొనుగోలు చేశారో,ఆ విధంగా కొనుగోలు చేయాలని రైతు ఐక్యవేదిక నాయకులు, రైతులు డిమాండ్ చేశారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా కొనుగోలు చేశారో అదే విధంగా కొనుగోలు చేసి రైతుల్ని మండల అధ్యక్షులు డబ్బా రమేష్ రెడ్డి, రైతు ఎన్టీఆర్,బద్దం కమలాకర్,లింబా రెడ్డి, భూమా



ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి,రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, రైతు ఐక్యవేదిక నాయకులు కాటి పల్లి గంగా రెడ్డి, తురుక.శ్రీధర్ రెడ్డి,బందేలా. మల్లయ్య,కొమ్ముల సంతోష్, కాటిపల్లి ఆదిరెడ్డి,మామిడి రాజశేఖర్ రెడ్డి,పుంద్ర శ్రీనివాస్, కళ్ళెం మహిపాల్,సుధాకర్ రెడ్డి,తిరుపతి రెడ్డి , రెడ్డి,సత్యనారాయణ , గంగరాజాం,శ్రీనివాస్ రెడ్డి , లచ్చయ్య,గంగా రెడ్డి,వినోద్ రెడ్డి,హరీష్,రాజేందర్,రైతులు,రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి (మార్చి 06)ప్రజా జ్యోతి :
ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో లయన్స్ క్లబ్ ధర్మపురి ఆధ్వర్యంలో





నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల క్యాంపును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల క్యంపును ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ధర్మపురి వారిని అభినందిస్తున్నామనీ,వారిని ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

కోడీమ్యాల,మార్చి6,(ప్రజాజ్యోతి):
ంప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి. జగిత్యాల జిల్లా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాల ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ







అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు.

## జగిత్యాల బస్ డిపోలో పవర్ ప్రోగ్రాం

జగిత్యాల టౌన్,మార్చి 6,(ప్రజాజ్యోతి)
జగిత్యాల బస్ డిపోలో నిర్వహించిన పవర్ ప్రోగ్రాంలో బస్ డిపో మేనేజర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్ కండక్టర్లు వారి వారి యొక్క విధి నిర్వహణలో ప్రయాణికులతో ఎలా ఉండాలి వారికి ఎలాంటి మర్యాదలు ఇవ్వాలి అలాగే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా మేదులుతు సత్సంబంధాలను పెంచుకుంటూ ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేసే విధానాన్ని వివరిస్తూ,ప్రైవేటు వాహనాలలో వెళితే ఏదైనా జరగరానిది జరిగితే మీ ఇంట్లో వారికి ఒక దిక్కు కోల్పోయిన వారు అవుతారు అని ప్రతి ఒక్క ప్యాసింజర్ కు తెలపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు కండక్టర్లు ప్రతి ఒక్క కార్మికులు పాల్గొని ఆటలు పాటలు కవితలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొని ఆర్టీసీ ఉద్యోగులలో నూతన ఉత్సహన్ని నింపుకున్నారు. కార్యక్రమల అనంతరం గెలుపొందిన సిబ్బందికి బహుమతులు డిపో మేనేజర్ అందించారు.ఈ కార్యక్రమాలలో డిపో మేనేజర్ సునీత తో పాటు గ్యారేజ్ సిబ్బంది కండక్టర్లు డ్రైవర్లు పాల్గొన్నారు .

## కరీంనగర్ కోర్టులో బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు విజయోత్సవ సంబరాలు

కరీంనగర్ బ్యూరో, మార్చి06, (ప్రజాజ్యోతి)
ఉమ్మడి కరీంనగర్ , అదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించడంతో గురువారం రోజున బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టులో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సెల్‌కు చెందిన న్యాయవాదులు, పార్టీ సభ్యులు "తియ్యని పండుగ" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. మిఠాయిల పంపిణీ చేస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు విజయాన్ని



ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ కె. శ్రవణ్ కుమార్, కో కన్వీనర్ కోలిపాక చంద్రమౌళి లు మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాల తో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. ఎన్నికలు జరిగిన నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పార్టీ బలోపేతానికి దారి చూపాయన్నారు. గెలిచిన అభ్యర్థులు ఉద్యోగ ఉపాధ్యాయుల, పట్టభద్రుల, ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరి ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకొని బిజెపిని మరింత బలోపేతం చేయాలన్నారు..విజయోత్సవ సంబరాల్లో భాజపా లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు , జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలి

ధర్మపురి (మార్చి 06)ప్రజా జ్యోతి :
ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయాన్ని గురువారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను వారికి









అందజేసారు.అనంతరం మార్చి నెల 10 వ తేదీ నుండి ప్రారంభం కానున్న ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సంధర్భంగా స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించే స్థానిక బ్రాహ్మణ సంఘం పక్కన గల యాగశాల స్థలాన్ని ఆలయ అర్చకులు,అధికారులు మండల నాయకులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వేద పండితులు,అర్చకులు, ఆలయ అధికారుల సలహాలు,అభ్యర్థనల మేరకు మొదటి సారి స్వామి వారి కల్యాణాన్ని దేవాలయం లోపల కాకుండా బయట నిర్వహించడం జరుగుతుందని,స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,మంచినీళ్లు,మొబైల్ టాయిలెట్లు,పార్కింగ్ తదితర అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడ ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని,ఆగమశాస్త్రం,వేద పండితుల సూచనలు,సలహాల మేరకు,సమయానుకూలంగా కల్యాణాన్ని పూర్తి చేయాలని,స్వామి వారి కళ్యాణం అనంతరం కూడా అట్టి స్థలం చుట్టూ కంచె వేసి కేవలం స్వామి వారి కళ్యాణం కొరకు మాత్రమే అట్టి స్థలాన్ని వినియోగించాలని,దానికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,అలయ అర్చకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి

జగిత్యాల,మార్చి 6, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలో ని తహసిల్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక పనులను ఎండగడుతూ





నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఇతర అవసరాలకు మళ్లించకూడదు కేంద్రీయ నవోదయ విశ్వవిద్యాలయానికి వెంటనే భూములను కేటాయించాలి హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి మూత పడిన చెక్కర ఫ్యాక్టరీలను వెంటనే పునరుద్ధరించాలి బి.సి కులస్తుల రిజర్వేషన్లో అన్యమతస్తులను చేర్చకూడదు రాష్ట్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు నశించాలి.కాంగ్రెస్ ప్రభుత్వ రైతు మరియు విద్యార్థి వ్యతిరేక విధానానికి నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. భోగ శ్రావణి అన్నారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,జిల్లా మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం

### పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి పరాభవం
### రెండో ప్రాధాన్యత ఓట్లతో కూడిన విజయం 5,494 మెజారిటీతో గెలుపు
### 60 గంటల ఉత్కంఠకు తెర
### అంజిరెడ్డిని అభినందించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
### కాషాయ దళం సంబరాలు

కరీంనగర్ బ్యూరో, మార్చి06, (ప్రజాజ్యోతి)
టీచర్స్,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం కమలం జోరు కొనసాగింది.అటు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యతో పాటు, ఎంతో ఉత్కంఠ రేపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించారు.చివరి వరకు పోరాడినా కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పలేదు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరూకూడా కోటా ఓటుకు చేరుకోలేదు. దీనితో రెండో ప్రాధాన్యత ఓట్లు ఫలితాలలో భాగంగా 54 మంది ఎలిమినేషన్ అయ్యారు. తర్వాత కూడా ఫలితం తేలకపోవడంతో మూడోస్థానంలో నిలిచిన ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లలో ఫలితం రావడంతో.రెండో ప్రాధాన్యత ఓట్లలోనూ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 503 ఓట్ల మెజారిటీతో విజయం





సాధించారు.దీంతో మొదటి ప్రాధాన్యత ఓట్లతో పాటు, రెండో ప్రాధాన్యత ఓట్లలో వచ్చిన ఆధిక్యతను కలుపుకొని బీజేపీ అభ్యర్థి 5,494 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందినట్లు ఎన్నికల అధికారి,కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ప్రకటించారు.టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం కమలం జోరు కొనసాగింది.ఎంతో ఉత్కంఠ రేపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయన్ని కైవసం చేసుకున్నారు.ఆఖరి వరకు పోరాడిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పరాభవం ఎదురైయింది.మొదటి ప్రాధాన్యత ఓట్ల లో ఎవరు కోటా ఓటు కు చేరకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లు ఫలితాన్ని తేల్చాయి. 54 మంది ఎలిమినేషన్ తర్వాత కూడా ఫలితం తేలకపోవడంతో మొదట మూడో స్థానంలో వున్న ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లతో ఫలితం వచ్చింది.పట్టభద్రులు 2,52,007 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా,అందులో 27,671 ఓట్లు చెల్లుబాటు కాలేదు.2,24,336 ఓట్లు 1,12,169 ఓట్లను కోటాగా ప్రకటించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల తో పాటు 54 మంది ఎలిమినేషన్ అనంతరం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 78,635 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి 73,644, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ 63,404 ఓట్లు సాధించారు. 56 మంది పోటీలో ఉండాగా 54 మందికి కలిపి కేవలం 17,244 ఓట్లు మాత్రమే రావడం గమనార్హం.54మంది ఎలిమినేషన్ అనంతరం ప్రసన్నహరికృష్ణకు సంబంధించిన రెండోప్రాధాన్యత ఓట్లు లెక్కించే సమయంలో బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు తీవ్రఉత్కంఠకు లోనయ్యారు.చివరకు ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండోప్రాధాన్యత ఓట్లలో సైతం బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి 503 ఓట్ల మెజార్టీ సాధించారు. బీజేపీకి 18,507 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీకి 17,554 ఓట్లు వచ్చాయి,మొదటి ప్రాధాన్యత ఓట్లతో పాటు ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యతా ఓట్లల్లో వచ్చిన ఆధిక్యతను కలుపుకొని బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 5,494 ఓట్ల మెజార్టీ సాధించారు. దీంతో ఎన్నికల అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారని ప్రకటించారు. ఎమ్మెల్సీగా గెలు పొందిన అంజిరెడ్డిని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభినందించి సంబరాలు జరుపుకున్నారు.



## ప్రేమ జంట ఆత్మహత్య

చొప్పదండి, మార్చి 6(ప్రజా జ్యోతి):
పెద్దలు వేరే పెళ్లి చేసేందుకు ప్రయత్నించడంతో ఓ ప్రేమజంట బలవన్మరణానికి పాల్పడింది. కలిసి జీవించడం సాధ్యం కాదనే ఆలోచనతో జంటగా ఉరేసుకుని చనిపోయారు. ఈ విషాద





సంఘటనకు సంబంధించిన వివరాల్లోకెళితే.. చొప్పదండి మండలం చిట్యాల పల్లి గ్రామానికి చెందిన కొండపర్తి అరుణ్ కుమార్, భూపాలపట్నానికి చెందిన నాంపల్లి అలేఖ్య రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. అరుణ్ కుమార్ కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. విద్యాభ్యాసం పూర్తిచేసిన అలేఖ్య కొంతకాలంగా ఇంట్లోనే ఉంటోంది.
ఈ క్రమంలోనే అలేఖ్య తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. దీంతో తమ ప్రేమ ఫలించదేమోనని, కలిసి జీవించడం సాధ్యం కాదని అరుణ్, అలేఖ్యలు ఆందోళన చెందారు. కరీంనగర్ లోని తన మిత్రుడి ఇంటికి అలేఖ్యను తీసుకెళ్లిన అరుణ్ కుమార్ తనువు చాలించాలన్న నిర్ణయం తీసుకున్నాడు. ఇంట్లోని ఓ గదిలో ప్రేమికులిద్దరూ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. అరుణ్, అలేఖ్యల మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రేమికుల ఆత్మహత్యతో చిట్యాల పల్లి భూపాలపట్నం గ్రామాలలో విషాదం నెలకొంది.

## నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ముదిగొండ నుంచి వల్లభి వరకు నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా



కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గురువారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముదిగొండ పట్టణ పరిధిలో ముదిగొండ నుంచి వల్లభి వరకు 5 కిలో మీటర్ల మేరకు ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని 28 కోట్ల రూపాయల ప్లాన్ నిధుల అంచనా వ్యయంతో నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ నిధులతో రహదారి విస్తరణతో పాటు డ్రైనేజి, ఫుట్ పాత్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రోడ్లు, భవనాలు శాఖ ఎస్ఇ హేమలత, ఇఇ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి సింగరేణి ఓబి ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ ) డిమాండ్.

సత్తుపల్లి మార్చి6 ప్రజా జ్యోతి .

సింగరేణిఓబి కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సివై పుల్లయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ శరత్ డిమాండ్ చేశారు. గురువారం సత్తుపల్లిలో టీ యు సి ఐ కార్యాలయం లో సింగరేణి ఓబి కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, వారికి ప్రతి నెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని,ఈపీఎఫ్ జీతంలో కట్ కాగానే మొబైల్లో మెసేజ్ లు పంపించాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులను




పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ కార్మికులకు లాగానే జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సిఎల్సి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రవి మాట్లాడుతూ, ఓబీలో కాంట్రాక్టు కార్మికులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని, వారికి ఆరోగ్య చెకప్ చేయించాలని, వేతనంతో కూడా సెలవులు ఇవ్వాలని కోరారు. అనంత ఓబీ ఆపరేటర్ల నూతన కార్యవర్గా నీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీఅమర్లపూడి శరత్ ప్రవేశపెట్టడం జరిగింది. అధ్యక్షులు గా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కె కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా పి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా ఎం రాజా, కోశాధికారిగా వి అశోక్ తో పాటు పదిమందితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి రమేష్, రవికుమార్,మురళీకృష్ణ, ప్రసాద్,రవి,బాలరాజు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి**



కూసుమంచి మార్చి 06 ప్రజా జ్యోతి:

కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10.30గంటలకు జరిగే కూసుమంచి, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున ఆయా మండలాల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు సకాలంలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రామయ్యను దర్శించుకున్న ఖమ్మం జిల్లా జడ్జి

భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి)

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని ఖమ్మం జిల్లా జడ్జి రాజగోపాల్ కుటుంబసమేతంగా గురువారం దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ



అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా ధ్వజస్తంభం, గర్భగుడిలో ఆయన పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, శ్రీ అభయాంజనేయస్వామి వార్లను దర్శించి పూజలు చేయగా ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివనాయక్, ఆలయ ఈవో రమాదేవి, అధికారులు. అర్చకులు పాల్గొన్నారు.

## రుక్మిణి సమేత వేణుగోపాలుడికి తిరుకల్యాణోత్సవం

భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి):



పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయంలో రుక్మిణి సమేత వేణుగోపాలస్వామికి గురువారం తిరుకల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు అభిషేకంతో ప్రారంభమై స్వామివారికి అలంకరణ, పూజలు చేశారు. సాయంత్రం 6 గంటలకు స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా అర్చకులు నిర్వహించడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరై తిరుకల్యాణాన్ని కన్నులారా వీక్షించి పులకించిపోయారు రాత్రి 7.30 గంటలకు భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యంలో మేటి

## సాయంలో సాటేలేని డాక్టర్ కూరపాటి

- సామాజిక సేవకు ఆద్యుడు
- పేద పిల్లలకు ఉత్తమ వైద్య దేవుడు
- ఖమ్మం సేవా రత్న
- "అభయ"కు మార్గదర్శి

**ఖమ్మం గుమ్మంలో వైద్యరంగంలో ఉత్తమ సేవలను అందిస్తూ అనేక రోగుల జీవితాన్ని ఆనందమయం చేయడంలో అవధులు లేని సేవలు అందించుటకు అనుక్షణం పరితపిస్తున్న పరిచయం అక్కర్లేని ఈతరం పిల్లల ప్రముఖ వైద్యులు సామాజిక సేవకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్.డాక్టర్ కూరపాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలలే కాకుండా సరిహద్దు జిల్లాలు నల్గొండ, వరంగల్ తో పాటు రాష్ట్రంలో పలు జిల్లాలలో చిన్న పిల్లలకు వైద్య పరంగా ఏదైనా సమస్య వస్తే మొదట వినిపించే పేరు కూరపాటి పిల్లల వైద్యశాల, 2011వ సంవత్సరం నుండి వైరా రోడ్డు బాబురావు పెట్రోల్ బంకు పక్కన నెలకొల్పి అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఎందరో చిన్నారులకు అందరికీ అందుబాటు వైద్యాన్ని చేస్తూ వారి జీవితాలను సంపూర్ణ ఆరోగ్యస్తులుగా కేరింతలు కొట్టేలా తీర్చిదిద్దటంలో తనకు తానే సాటి అని నిరూపించుకుంటున్నారు.**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రముఖ రాజకీయ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, హైమావతి దంపతులకు రెండో సంతానంగా జన్మించిన కూరపాటి ప్రదీప్ కుమార్ వైద్యవృత్తిలో అగ్రగామిగా ఉంటూ , అతి తక్కువ





ఖర్చుతోనే సేవలందిస్తూ మరోవైపు తండ్రి నుండి పొందిన సామాజిక సేవా దృక్పథంతో యువం ఫౌండేషన్ 2019లో నెలకొల్పి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతకు అద్దం పట్టేలా కెరీర్ గైడెన్స్ అందిస్తూ ఆపద సమయంలో అన్నివేళలా సహాయ సహకారాలు ఈ ఫౌండేషన్ ద్వారానే అందిస్తున్నారు.







దీనిలో భాగంగానే ప్రతి నెల తలసీమియా బాధితులకు రక్తాన్ని సేకరించి అందించుటలో యువం ఫౌండేషన్ సభ్యులు ముందున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్ని మతాల సాంప్రదాయాలను గౌరవిస్తూ సంక్రాంతి, క్రిస్మస్ రంజాన్ వంటి పండుగలకు తన వంతు సహాయంగా సేవా కార్యక్రమాల్లో ముందుంటూ వారికి ప్రోత్సాహంగా ఉంటున్నారు అలాగే చదువులో రాణిస్తూ వివిధ రంగాల్లో స్థిరపడాలనే పేదింటి విద్యార్థులకు ఎందరికో ప్రోత్సాకంగా వారి అభిరుచికి తగ్గట్లుగా జీవితంలో స్థిరపడేలా వెన్నుదన్నుగా నిలవడంలో ముందున్న వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కావడం మరో విశేషం. సామాన్యుడిగా ప్రస్థానం ప్రారంభించి అనన్య సామాన్యుడిగా అంచలంచెలుగా తన పరిధిని విస్తరించుకొని అటువైద్యం ఇటు సామాజిక సేవా కార్యక్రమాల్లో లాభాపేక్ష లేకుండా నిష్పక్షపాతంగా సేవలందిస్తున్న డాక్టర్ కూరపాటికి ఎన్నో అవార్డులు రివార్డు వరించాయి దానిలో జాతీయ స్థాయిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉత్తమ డాక్టర్ గా గుర్తించడమే కాకుండా సేవారత్నగా విద్యారత్న వంటి ప్రఖ్యాత పురస్కారాలను కూడా పొందారు . ఖమ్మం మరియు పరిసర ప్రాంత జిల్లాలలో ప్రజలకు, పిల్లలకు వైద్యమే కాకుండా ఎందరో పేదలకు మల్టీ స్పెషాలిటీ





విభాగంలో కూడా తన వంతు సేవలందించాలని దృఢ సంకల్పంతో ప్రముఖ వైద్యుల సేవలను ఒక దగ్గరకు చేర్చి ఆధునిక వైద్య సదుపాయాలతో శ్రీ





అభయ హాస్పిటల్ చైర్మన్ గా మేనేజింగ్ డైరెక్టర్ గా కూడా తన ప్రస్థానం ప్రారంభించారు. ఇలా పేద ప్రజల పక్షాన చిన్నారులు పక్షాన వైద్యదేవుడిగా ఉంటూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఖమ్మం గుమ్మానికి ఒక ఆణిముత్యంగా ఇలానే సేవలందించాలని నిరుపేద ప్రజలు అన్ని వర్గాల వారు కోరుకుంటున్నారు.

## కరీంనగర్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీలు గా మల్క కొమరయ్య, అంజిరెడ్డిల విజయాలకు అభినందనలు

బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా ఘన విజయం సాధించిన బీజేపీ అభ్యర్థులు ముల్క కొమరయ్య మరియు అంజిరెడ్డిలకు బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఓట్లు వేసి గెలిపించిన ఉపాధ్యాయులకు విద్యావంతులకు ధన్యవాదాలు తెలియ చేశారు. వారి విజయం మామూలు విజయం కాదని మొత్తం తెలంగాణ బీజేపీ కార్యకర్తలు తమ విజయం గా భావిస్తున్నామని అన్నారు. తెలంగాణలో ఎప్పుడు, ఎక్కడ ఎన్నికలు జరిగిన గెలిచేది బీజేపీ అభ్యర్థులేనని అన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారని ఇప్పుడు ప్రజల చూపు బీజేపీ వైపు వున్నదని, రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలుపు కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటిదని అన్నారు. తెలంగాణలో



కూడా ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని దీనికి నిదర్శనమే ఈ ఇద్దరి అభ్యర్థుల గెలుపని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తెలంగాణలో బీజేపీ ఎక్కడ ఉంది అని ఎద్దేవా చేసిన వారు ఒక సారి మా బలంచూడండి లోక్ సభ లో 8మంది, రాజ్యసభలో ఇద్దరు ఎంపీ లు, విధాన సభలో 8మంది ఎమ్మెల్యే లు, శాసన్ మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీలు మొత్తంగా 20 మంది అని వారికి చురకలు వేశారు. దేశ వ్యాప్తంగా మోడీ గారి పాలనకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని, వారి పాలనలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ కూడా తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ప్రజలంతా బీజేపీ ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

## జనసేన ఆవిర్భా దినోత్సవానికి తరలిరండి

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి సత్యనారాయణ

భద్రాచలం టౌన్, మార్చ్ 6(ప్రజాజ్యోతి ):

భద్రాచలం పట్టణం లోని జనసేన పార్టీ నాయకులు బండి రాంప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి సత్యనారాయణ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పోస్టల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ జనసేన పార్టీ అవతరించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎన్నో అవమానాలు ఆటుపోట్లు ఎదుర్కొని రెండు చోట్ల ఓడిపోయాయి కూడా ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా ప్రజల మధ్యన తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడినటువంటి కఠిన శ్రమ చేసిన పవన్ కళ్యాణ్ కష్టానికి రాష్ట్ర ప్రజానీకం మొత్తం ఒక్కసారిగా జనసేన వైపు చూసే



విధంగా పోటీ చేసిన 21 స్థానాల్లో పూర్తిగా విజయం సాధించి రికార్డ్ నెలకొల్పిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి అందరూ ఐక్యమై జనసేనానికి తోడుగా నిలవాలని, అందరూ ఐక్యతతో భద్రాచలం నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పిఠాపురంలో జరగబోయే సభలు విజయవంతం చేయాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడే వాళ్ళకి ప్రతి ఒక్కరికి సరైన సమయంలో అవకాశాలు వస్తాయని వ్యవస్థలో మార్పు రావాలని పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అంకబాబు, బొడ్డు శివతేజ, బొడ్డు తరుణ్, తామరపల్లి కార్తికేయ, ముదిగొండ సాయి తేజ, గోవిందు వెంకటేశ్వరరావు, ఆకుల రఘు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి సహకరించవద్దు

అటవీ గ్రామాల సందర్శనలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్

చర్ల, మార్చి 6 (ప్రజా జ్యోతి )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండల పోలీస్ స్టేషన్ పరిధిలోనిబట్టిగూడెం,రామచంద్రాపురం గ్రామాల్లో , జిల్లా ఎస్పీ రోహిత్



రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో చర్ల పోలీసులు మరియు సిఆర్పిఎఫ్ అధికారులతో కలిసి భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ ఈ రోజు చర్ల మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన బట్టిగూడెం,రామచంద్రాపురంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రెండు గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ఎవరూ సహకరించవద్దని గ్రామస్తులకు సూచించారు.గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.పరోక్షంగానైనా,ప్రత్యక్షంగానైనా నిషేధిత మావోయిస్టు పార్టీకి సహకరించిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజువర్మ,ఎస్ఐ నర్సిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి):

భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహెూమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నిర్మల్ ఆర్టీసీ డిపోలో ముగిసిన పవర్ ప్రోగ్రామ్

నిర్మల్ టౌన్ మార్చి,6(ప్రజాజ్యోతి)
ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆధ్వర్యములో ఫిబ్రవరి 18 నుండి 5 మార్చి వరకు కొనసాగిన పవర్ ప్రోగ్రామ్ బుధవారం ముగిసాయి.నిర్మల్ ఆర్టీసీ ఉద్యోగులు ఎం.డి. సజ్జనార్ సందేశం శ్రద్ధగా వింటూ వారు సూచించిన ప్రతి అంశం తిలకించారు.సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి ఇది నాది అని పనిచేయాలని ప్రతి ఉద్యోగి సంస్థ కోసం పనిచేయాలని సంస్థ మనుగడ



కొరకు పనిచేయాలని ఎం.డి. సూచించారు.డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ క్లాసుల ద్వారా మన ఉద్యోగులు చాలా నేర్చుకున్నారని,రోజు ట్రైనింగ్ క్లాసులో ప్రతిజ్ఞ చేయించడం, మోటివేషన్ గేమ్స్ ఆడించడం,అధికారులు ఉద్యోగులు కలిసి భోజనాలు చేయడం జరిగిందని డిపోమేనేజర్ తెలిపారు.ఉద్యోగులలో నైపుణ్యాన్ని,సృజనాత్మకను పెంచుకోవడానికి ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశమని ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉండడం ప్రతి పని నాది అనిచేయాలని మేనేజర్ తెలిపారు.ఈ ముగింపు కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్,అసిస్టెంట్ ఇంజనీర్ (ఎం) నవీన్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భద్రాచలం జడ్జి వినూత్న తీర్పు

భద్రాచలం, మార్చి 6( ప్రజాజ్యోతి )
భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ గురువారం వివిధ కేసుల్లో పట్టుబడిన ముద్దాయిలకు వినూత్న తీర్పు ఇచ్చారు. పట్టణ పోలీస్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ల నుంచి కోడిపందాలు, పేకాట, డ్రంక్అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ముద్దాయిలకు జరిమానాతో పాటు కమ్యూనిటీ సర్వీస్లో భాగంగా ఎస్టీ బాలుడు వసతిగృహం, పరిసరాలను పరిశుభ్రం చేయాలని సూచిస్తూ వినూత్నంగా తీర్చును వెలువరించారు. జడ్జి ఆదేశాల మేరకు ముద్దాయిలు వసతిగృహం పరిసరాలు, వసతిగృహంలో తరగతిగదులను శుభ్రం చేశారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి):
భద్రాచలం పట్టణంలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష గురువారం ప్రశాంతంగా ప్రారంభమైంది. జీజేసీలో 349, టీడబ్ల్యుఆరోజేసీలో 337, ఎల్ఎఫ్ కళాశాలలో 249, త్రివేణి కళాశాలలో 437 మంది పరీక్షలు రాయగా 29 మంది గైర్హాజరైనట్లు పరీక్షల అధికారి తెలిపారు.

## విజయోత్సవ ర్యాలీ..

అందోలు, మార్చ్08 (ప్రజా జ్యోతి):
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి ఘన విజయం సాధించడంతో జోగిపేట పట్టణంలోని పురవీధుల్లో బిజెపి శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పోటాపోటీగా సాగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి శ్రేణులు జోగిపేట పురవీధులలో గురువారం బైక్



ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి 161 పై హనుమాన్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి విజయ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్ మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ సీటుతోపాటు, పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటు కూడా భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందని ఆ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఈరోజు జోగిపేటలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన ప్రియతమ నేత నరేంద్ర మోడీ పనితీరుతో యావత్తు భారతదేశ ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని తెలంగాణలో కూడా బిజెపి అంచలంచలుగా ఎదుగుతుందని భవిష్యత్తులో తెలంగాణలో అధికారం సాధించేది భారతీయ జనతా పార్టీయేనని అన్నారు. పేటలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ప్రభాత్, గాజుల అనిల్, ఉలవల వెంకటేశం, అందోల్ మండల అధ్యక్షులు శివ చందర్, భూమయ్య, సుమన్, సుజిత్ కుమార్, గడ్డమీద రాజు, పాపయ్య, వి.రమేష్, మహేందర్, నర్సిములు, చింటు, పి.రమేష్, రవి, సంగమేశ్, ఖలీల్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేరు

### స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు
### రేవంత్‌రెడ్డి అవగాహన లేని పాలనతో కష్టాలు
### ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఓ వర్గం సంతోషంగా లేరని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పాలనపై అవగాహన సీఎం రేవంత్‌రెడ్డి అవగాహనరాహిత్యంతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్కాలర్‌షిప్‌ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా విమర్శించారు. విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట చెప్పి మూడు నెలలు పూర్తి కావస్తుందని, ఇప్పటివరకు మూడు రూపాయల బకా యిలు కూడా చెల్లించిన దాఖలు లేవని వెల్లడించారు. రేవంత్ సర్కారుకు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై ఉన్న ధ్యాస, పేద విద్యార్థుల చదువులకు బకాయిలు చెల్లించడంపై లేదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణ పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి, ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క విద్యార్థిని కూడా ఈ పథకం కింద ఎంపిక చేయలేదన్నారు. ఏడాదిన్నరగా ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోయిందని చెప్పారు. కొం దరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విదేశీ విద్యకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పథకంలో ఎంపిక అవుతామేమో అనే ఆశతో ఇక్కడే ఉండి ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం మొద్దునిద్రను వీడి తక్షణమే స్కాలర్షిప్ బకా యిలను విడుదల చేయాలని, విదేశీ విద్య పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి పేదలకు విదేశాల్లో చదివే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

### -అప్పగించిన పనులు అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలి.
### -సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి): ఏప్రిల్ నెలలో జరగనున్న శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహోత్సవాల ఏర్పాట్లు పకడ్బంధీగా నిర్వహించాలని, ఉత్సవాలు తిలకించేందుకు వచ్చే భక్తులకు



ఎలాంటి ఇబ్బందులు తలెత్తనీయొద్దని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ , డీఆర్డీఏ విద్యాచందన, ఆలయ ఈవో రమాదేవిలతో కలిసి ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహోత్సవాలకు సంబంధించి చేపట్టాల్సిన కార్యాచరణపై మాట్లాడుతూ ముక్కోటి, ఏరు ఫెస్టివల్ విజయవంతంగా ఎలా నిర్వహించారో ఈ ఉత్సవాలను కూడా ఆదే రీతిన విజయవంతం చేసేందుకు అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. మహోత్సవాలకు నెలరోజుల సమయం ఉండటంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎవరికి అప్పగించిన పనులు వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. కల్యాణం వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బంధీగా బారికేడ్లు ఏర్పాటు చేసి సెక్టార్ల వారీగా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఆన్లైన్ ద్వారా 75శాతం టికెట్లు కేటాయించాలని, 25 శాతం మ్యానువల్ గా అందుబాటులో ఉండాలని దేవస్థానం ఈవోకు సూచించారు. లాడ్జీలు బుక్ చేసుకునేలా సౌకర్యాలు కల్పించాలని, అవసరమైతే పోలీసు సహకారం తీసుకోవాలని, సెక్టార్లలో బారికేడ్ల నిర్వహణ పోలీసుశాఖ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని బారికేడ్లు పటిష్టంగా ఉండేలా చూడాలన్నారు. మహోత్సవాల



నేపథ్యంలో భద్రాచలం పట్టణం అపరిశుభ్రంగా లేకుండా పరిశుభ్రత కోసం సిబ్బందిని నియమించాలని, విధుల్లో ఉండే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపుకార్డులు జారీచేయాలని, భక్తులకు తాత్కాలిక మరుగుదొడ్లు ఈనెల 31లోగా పూర్తయ్యేలా చూడాలని, మంచినీటి సరఫరా విషయంలో సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధాన ప్రాంతాల్లో మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. మిథిలా స్టేడియం పరిసరాల్లో మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వాహన పార్కింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రధానంగా అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలు, ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా రెస్క్యూటీమ్లు ను అందుబాటులో ఉంచుకోవాలని, నాటుపడవలు, గజ




ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గోదావరిలో ప్రమాదహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి లోతుకు భక్తులు వెళ్లకుండా మైక్ అనౌన్స్మెంట్ ను అందుబాటులో ఉంచాలన్నారు. భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఉండాలని, పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్యసేవలు అందించేలా 20 బెడ్లను సిద్ధంగా ఉంచుకోవాలని, ఐసీయూవార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురుతున్నందున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని 108 అంబులెన్స్ తో పాటు సరిపడా మందులు, సీపీఆర్ చేసేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఉత్సవ ఏర్పాట్లకు సంబంధించి అప్పగించిన పనులు బాధ్యతతో చేయాలని, విధుల్లో అలసత్వం వహించరాదన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకున. అధికారుల సమక్షంలో కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం, కొత్తగూడెం ఆర్డీవోలు దామోదర్ రావు, మధుసూదన్, వివిధశాఖల అధికారులు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు అధిష్టానం తనకు ఏ బాధ్యత ఇచ్చిన నిర్వహిస్తా

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ దే
- ఓటమి మరింత బాధ్యతను పెంచింది
- కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అధైర్య పడొద్దు
- కరీంనగర్ కాంగ్రెస్ కు నాయకత్వ లోపం,పార్టీ పటిష్టతకు కృషి చేస్తా..
- కాంగ్రెస్ పార్టీలో లోటుపాట్లపై పార్టీ పెద్దలకు నివేదిక ఇస్తాను
- పార్టీ తనకు ఏభాధ్యత అప్పగించిన బాధ్యతతో నిర్వహిస్తా..
- రానున్న రోజుల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోనే కొనసాగుతా




కరీంనగర్ బ్యూరో, మార్చి 06, (ప్రజాజ్యోతి)
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టెక్నికల్ గా తాను ఓడిపోయినప్పటికీ నైతిక విజయం మాత్రం తనదేనని పట్టబద్రులంతా తనకు అండగా నిలిచి ఓట్లు వేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.గురువారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తనకు మరింత బాధ్యతను పెంచిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ వాదిగా పార్టీలో మరింత చురుకుగా పని చేస్తానని,పార్టీ పటిష్టతకు అధిష్టానం తనకు ఏ బాధ్యత ఇచ్చిన నిర్వహిస్తానని వెల్లడించారు.కరీంనగర్ కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ లోపం స్పష్టంగా కనబడుతుందని పార్టీ ప్రక్షాళనకు తనవంతుగా కృషి చేస్తానని వెల్లడించారు.రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసికట్టుగా పని చేసేలా కృషి చేస్తానన్నారు.చెల్లుబాటు కానీ ఓట్లు 11శాతం 28686 ఓట్లు తన ఓటమికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. చెల్లుబాటు కానీ పదివేల ఓట్లు తనకు వచ్చేవేనని వెల్లడించారు.ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా చేసిన విష ప్రచారాన్ని పట్టభద్రులు పట్టించుకోలేదని ఓటర్లు మాత్రం తనకు మద్దతు పలికారని వెల్లడించారు. టెక్నికల్ గా తాను ఓటమిపాలైనా నైతికంగా తానే విజయం సాధించానని వెల్లడించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ శ్రేణులకు, అల్ఫోర్స్ కుటుంబ సభ్యులకు,సిపిఐ, సిపిఎం, టీజేఎస్ వివిధ కుల సంఘాల నాయకులకు, ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని తనకు అండగా నిలిచిన మంథని శాసనసభ్యులు ఐటీ శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఎన్నికలకు ముందు 42 నియోజకవర్గాల్లో పట్టభద్రులకు ఇచ్చిన హామీల అమలుకు రేపటి నుంచే నా కార్యాచరణ ఉంటుందని,అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని తెలిపారు.
చొప్పదండి వేములవాడ,సిరిసిల్ల లో కాస్త వెనుకబడి ఉన్నామని పేర్కొన్నారు.చెల్లుబాటు కానీ ఓట్లపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని 50 శాతం ప్లస్ వన్ ఓటు రాకపోయినా విజేతనుఎలా ప్రకటించారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో లోటుపాట్లపై పార్టీ పెద్దలకు నివేదిక ఇస్తానని పార్టీలో స్తబ్దత నెలకొందని పార్టీ శ్రేణులను ఉత్సాహ పరిచేందుకు కృషి చేస్తానని పునరుద్ఘాటించారు.

## భూపాలపల్లి అటవీ ప్రాంతంలో చిరుత సంచారం

మొదటిపేజీ తరువాయి..

గోరుగత్తుపల్లి శివారులోని బొక్కిచెరువు సమీపంలో చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు జోరుందు కున్నాయి. మొక్కజొన్న చేను వద్ద చిరుత పులి తిరుగుతున్న వీడియోను ఓ మహిళ రికార్డు చేసిందంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం పులి పాదముద్రలు గుర్తించాకే స్పష్టత ఇస్తామని చెబుతున్నారు. స్థానికులు మాత్రం చిరుత పులి వార్తలపై ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా చిరుత సంచారం వార్త జిల్లాలో తీవ్రం భయాందోళనకు గురిచేస్తోంది.అయితే జిల్లాలో గత 15 రోజులుగా పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే ఓ చోట కనిపించిందంటూ అటవీ అధికారులకు సమాచారం అందడం, వారు అక్కడకు చేరుకుని పాదముద్రలు గుర్తించేలోగా వేరే ప్రదేశానికి వెళ్లిపోవడం జరుగుతూ వస్తోంది. గత పది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది జిల్లాలో. ఈ క్రమంలో గోరుగత్తుపల్లికి సంబంధించిన ఓ వీడియో మాత్రం సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్‌గా మారింది. ఆ గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు ఈ వీడియోను చిత్రీకరించినట్లు చెబుతున్నారు. మొక్కజొన్న చేను గట్టుపై నుంచి చిరుత వెళ్తున్న దృశ్యాలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. అయితే ఈ వీడియోను చూసిన అటవీ శాఖ అధికారులు మాత్రం.. పులి సంచారాన్ని ఇంకా ధృవీకరించలేదు. ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ పులి పాదముద్రలు గుర్తించాకే నిర్ధారిస్తామని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. అయితే వీడియో తమ ఊరిదే అని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు కన్ఫామ్ చేస్తున్నప్పటికీ అటవీ శాఖ



అధికారులు మాత్రం నిర్ధారించడం లేదు. గత మూడు వారాలుగా ఈ ప్రాంతంలో పులి సంచరిస్తోంది. భూపాలపల్లి జిల్లాలోని మహాదేవ్‌పూర్, కాటారం అటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తూ.. వరంగల్ జిల్లా నల్లబెల్లి, మహబూబాబాద్ జిల్లా గంగారం వరకు వెళ్లి అదే పులి తిరిగి వస్తోందన్నది అక్కడి వారు చెబుతున్నారు. పులి సంచారంపై స్థానికులు మాత్రం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో పులి సంచారం ఉంది, అటువైపు వెళ్లవద్దని దప్పు చాటింపు వేయిస్తున్నారు. అలాగే అడవిలోకి వెళ్లే రైతులు, పశువులకాపర్లు జాగ్రత్తగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

## అంతుచిక్కని వ్యాధితో 13మంది మృతి

మొదటిపేజీ తరువాయి..

తెలియరాలేదు. బాధితులంతా వారి మరణానికి ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి, ని రంతర దగ్గుతో బాధపడినట్లు తెలిసింది. అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు ఆ గ్రామానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి స్థానికులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. 80మంది స్థానికుల బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ఈ అంతుచిక్కని వ్యాధితో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే సుక్మా చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కపిల్ దేవ్ కశ్యప్ మాత్రం.. ఈ మధ్య కాలంలో ఐదు మరణాలే నమోదైనట్లు చెప్పారు. వృద్ధాప్య సంబంధిత కారణాలతో జిల్లా ఆసుపత్రిలో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు తెలిపారు. మరో ఇద్దరి మరణాలకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు.



# ఈఏపీసెట్‌కు భారీగా దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి..

కాగా ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. రూ.2,500, రూ.5 వేల ఆలస్య రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకున్నవారికి హైదరాబాద్‌లోని జోన్ 4లో మాత్రమే పరీక్షా కేంద్రాలు కేటాయిస్తారని ఇప్పటికే నోటిఫికేషన్‌లో ఉన్నత విద్యాశాఖ స్పష్టం చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఉంటుంది. రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు, రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థులకు తప్పనిసరిగా



2025 డిసెంబరు 31 నాటికి 16 సంవత్సరాల వయసు నిండి ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి అంటూ ఏమీ లేదు. ఇక బీటెక్ డెయిరీ టెక్నాలజీ, అగ్రికల్చర్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీతోపాటు బీఎస్సీ అగ్రికల్చర్, వెటర్నరీ సైన్స్, హార్టికల్చర్ కోర్సులకు 2025 డిసెంబరు 31 నాటికి 17 ఏళ్లు నిండి ఉండాలి. ఈ కోర్సుల్లో చేరేందుకు ఎస్సీ, ఎస్టీలకు 25, ఇతరులకు 22 సంవత్సరాలు గరిష్ఠ వయోపరిమితి నిర్ణయించారు. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అలాగే ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నారు. మరోవైపు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏపీలోని విజయవాడ, కర్నూలు పరీక్ష కేంద్రాలను రద్దు చేస్తూ ఇప్పటికే ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. 15 శాతం నాన్ లోకల్ కోటాలో ప్రవేశాలు పొందేందుకు ఏపీ విద్యార్థులకు ఇకపై అనుమతి లేదని తేల్చి చెప్పింది.

## ఎస్ఎల్‌బీసీ ఘనటపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..



వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ రెండు నివేదికల అంశంపై స్పష్టతను ఇవ్వాలని.. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మంది కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజల తరఫున ఈ అంశంపై పూర్తి వివరాలు విడుదల చేయాలని కేటీఆర్ అడిగారు. ఈ ప్రమాదానికి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరీంనగర్..నిజామాబాద్..మెదక్..ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ బాధ్యత తీసుకుంటే అక్కడ బీజేపీ గెలుస్తుందని అన్నారు. రేవంత్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ కాంగ్రెస్ భస్మమే అని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్, మల్కాజిగిరి బాధ్యత తీసుకుంటే.. ఆయా స్థానాల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యత తీసుకుంటే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్తే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని పేర్కొన్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి హోదాలో క్యాంపెయిన్ చేశారని చెప్పారు. కానీ అనూహ్యంగా అక్కడ కూడా బీజేపీ అభ్యర్థినే విజయం సాధించారని.. ఇందులో మర్మం ఏమిటో అని సందేహం వ్యక్తం చేశారు. ఈ మర్మం "భడే భాయ్ %-% ఈ చోటే భాయ్" కే తెలియాలని అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967